



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక






Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 18 మంగళవారం ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 154

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# కౌన్ బనేగా ఢిల్లీ సీఎం?

- సీఎం రేసులో ఆరుగురు బీజేపీ ఎమ్మెల్యేలు
- ఢిల్లీ రాజకీయం అంతా పర్వేశ్ వర్మ చుట్టే
- మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్
- పైగా ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ కుమారుడు
- ఆశిష్ సూద్,రేఖా గుప్తా,విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ,జితేంద్ర మహాజన్ పేర్ల పరిశీలన

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

27 ఏళ్ల తర్వాత బీజేపీ దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా సన్నాహాలు చేస్తోంది. ఫిబ్రవరి 20న ఢిల్లీలో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి. 19న బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వేదికను నిర్ణయించనప్పటికీ.. ఆ కార్యక్రమంలో రాంలీలా మైదానంలో జరిగే అవకాశం ఉంది. తొలుత ఫిబ్రవరి 17న శాసనసభాపక్ష సమావేశాన్ని నిర్వహించాలని భావించినా తర్వాత వాయిదా వేశారు. సీఎం పేరును నిర్ణయించే ముందు పార్టీ తన ఎమ్మెల్యేలతో ఈ శాసనసభాపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యంగా వినిపిస్తున్న పేర్లు ఇవే.. ముఖ్యమంత్రి ఎంపికక సంబంధించి గత కొన్ని రోజులుగా ఢిల్లీలో ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్నాయి. బీజేపీ నాయకత్వం మౌనంగా ఉన్నప్పటికీ.. పర్వేష్ వర్మ, ఆశిష్ సూద్, రేఖా గుప్తాతో సహా అనేక మంది పేర్లపై ఊహాగానాలు వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని గతంలో కమలం పార్టీ ప్రకటించింది. ప్రధాని మోడీ ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు ఫ్రాన్స్, అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ సీఎం రేసులో.. ఆ ఆరుగురు ముందంజ ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో ఉన్న పేర్లలో పర్వేష్ వర్మ ముందంజలో ఉన్నారు. ఆయన న్యూఢిల్లీ స్థానంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శి, జనక్ పురి ఎమ్మెల్యే ఆశిష్ సూద్ పేరు కూడా చర్చనీయాంశమవుతోంది. మహిళా నేతలలో షాలిమార్ బాగ్ ఎమ్మెల్యే రేఖా గుప్తా కూడా సీఎం పదవికి పోటీదారుగా పరిగణించబడుతున్నారు. ఢిల్లీ బీజేపీలో అత్యంత సీనియర్ నాయకులలో ఒకరైన,ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రోహిణి ఎమ్మెల్యే విజేందర్ గుప్తా పేరు కూడా చర్చలో ఉంది. మాలవీయ నగర్ ఎమ్మెల్యే సతీష్ ఉపాధ్యాయ కూడా రేసులో ఉన్నారు. ఆర్ఎస్ఎస్‌కు బలమైన ప్రతినిధి అయిన జితేంద్ర మహాజన్ కూడా సీఎం పదవికి పోటీ పడుతున్న వారిలో అగ్రస్థానంలో ఉన్నారు.

# కుంభమేళా పొడిగింపు లేనట్లే

- ప్రభుత్వం క్లారిటీ, మరో రికార్డు..!!
- ఇప్పటికే 53 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు
- 40 కోట్ల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా
- 45 రోజుల పాటూ జరిగిన ఈ కుంభమేళా
- ప్రపంచంలోనే అతి పెద్ద సంగమం
- 26న మహాశివరాత్రి రోజునే కుంభమేళా
- ముగుస్తుందని అధికారుల స్పష్టీకరణ





**న్యూఢిల్లీ-నవభూమి:** మహాకుంభమేళా కొత్త రికార్డులను నెలకొల్పుతోంది. అంచనాలకు మించి భక్తజనం కుంభమేళాకు తరలి వస్తోంది. 40 కోట్ల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేసారు. ఇప్పటికే 53 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లుగా యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా లో పుణ్య స్నానాలకు ఇక ఒక ముహూర్తమే మిగిలి ఉంది. దీంతో, తెలుగు రాష్ట్రాల నుంచి ప్రయాగ్ రాజ్‌కు భక్తుల తాకిడి పెరిగింది. కుంభమేళాకు భక్త జన వరద కొనసాగుతోంది. పెద్ద సంఖ్యలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటి వరకూ 53 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ప్రపంచం లోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. జనవరి 13వ తేదీన ప్రారంభ మైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి వరకూ కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటూ జరిగిన ఈ కుంభమేళా ప్రపంచంలోనే అతి పెద్ద సంగమంగా నిలిచింది. మేనెలలో బృహస్పతి సంచారంతో నక్కతోక తొక్కే రాశులవారు వీరే! ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ మేళా ఈ నెల 26తో ముగియాల్సి ఉండగా.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరో రెండు రోజులు పొడిగించే

# సీఎంను మార్చం

- తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ ఓబీసీ నేత కీలక వ్యాఖ్యలు
- నాలుగేళ్లూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టీకరణ
- భవిష్యత్తులో కాంగ్రెస్ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఎలాంటి మార్పు ఉండదని, కానీ భవిష్యత్తులో తమ పార్టీ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాబోయే నాలుగేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ, తెలంగాణకు మున్ముందు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. భవిష్యత్తు అంతా బీసీలదే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల గణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు. బీసీలకు ఇదొక గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఓబీసీలు లేరని, అన్ని పోస్టులలో కూడా అగ్ర కులాల వారే ఉన్నారని అన్నారు. దేశంలో 1 శాతం ఉన్న అగ్రకులాల చేతుల్లో 40 శాతం దేశ సంపద ఉందని ఆయన విమర్శించారు. అన్నింటా అన్ని కులాలకు సమ ప్రాధాన్యం దక్కాలని అన్నారు.

## కొత్త ఈసీగా జ్ఞానేశ్

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో



కేంద్ర ఎన్నికల ప్రధాన నూతన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోద ముద్ర వేసినట్లు కేంద్ర న్యాయశాఖ వెల్లడించింది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం నియమితులైన తొలి సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నిలిచారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండటంతో నూతన సీఈసీని సోమవారం ఎంపిక చేశారు. అంతకుముం దు ఇదే అంశంపై సమావేశమైన ప్రధాని మోదీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతికి సిపార్సు చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా. విపక్ష నేత రాహుల్ గాంధీలు ఈ భేటీలో పాల్గొన్నారు. - 2లో

# ఎవరినీ తొలగించం

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో మంత్రి సమావేశం
- ఉద్యోగుల హేతుబద్ధీకరణపై మంత్రి డీవీబీ స్వామి చర్చలు
- ఏబీసీ కేటగిరీలుగా హేతుబద్ధీకరణ చేస్తామని వెల్లడి



**అమరావతి-నవభూమిబ్యూరో:** రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి నేడు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం అయ్యారు. సర్వీసు హేతుబద్ధీకరణపై ఉద్యోగుల సంఘాల నేతలతో చర్చలు జరిపారు. ఉద్యోగుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రమోషన్లు కల్పించాలని, పీఆర్సీ అమలు చేయాలని మంత్రికి వినతులు అందాయి. ఈ సందర్భంగా మంత్రి డీవీబీ స్వామి మాట్లాడుతూ... గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఏ, బీ, సీ కేటగిరీలుగా హేతుబద్ధీకరణ చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, సర్వీసు నిబంధనలు రూపొంది స్తామని తెలిపారు. హేతుబద్ధీకరణపైనా అధికారుల కమిటీ పరిశీలిస్తుందని అన్నారు. హేతుబద్ధీకరణ ప్రక్రియతో కొందరిని తొలగిస్తారన్న అపోహలు వద్దని మంత్రి స్పష్టం చేశారు. ఎవరినీ తొలగించట్లేదని, కొన్ని శాఖల్లో చాలా ఖాళీలు ఉన్నాయని వివరించారు. మహిళా పోలీసుల విషయంలోనూ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, హోం శాఖను సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీవీబీ స్వామి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ కాకుండా ప్రమోషన్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని హేతుబద్ధీకరణ అంశంపై నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ

- రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి: సీఎం రేవంత్ రెడ్డి
- అర్హులు మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలి
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో కార్డులు జారీ
- కొత్త కార్డులకు సంబంధించి డిజైన్లను పరిశీలించిన సీఎం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి

## జనసంద్రంగా

# పెద్దగట్టు

- దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు జనమే జనం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎంపీ రఘువీర్ పూజలు
- స్థంభించిన హైదరాబాద్-విజయవాడ రహదారి
- ఖమ్మం,మిర్యాలగూడ మీదుగా వాహనాల మళ్లింపు
- ఉమ్మడి జిల్లాలో 2రోజుల పాటు స్కూళ్లకు సెలవు

2



**సూర్యాపేట-నవభూమిబ్యూరో:** శ్రీ లింగమంతులస్వామి పెద్దగట్టు జాతర ప్రారంభ మైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగఓ లింగా'

# జీబీఎస్ వ్యాప్తిని కట్టడి చేయండి

- జీబీఎస్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలు
- మందులు, ఇంజెక్షన్లు సిద్ధం చేసుకోండి
- ఆరోగ్య శాఖ అధికారులకు సీఎం ఆదేశం



**అమరావతి-నవభూమి:** గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్)పై అత్యంత అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. జీబీఎస్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వాసుపత్రులకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో జీబీఎస్‌తో మరణాలు సంభవిస్తుండటంతో సీఎం నేరుగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు. సోమవారం సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో జీబీఎసపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

# ఢిల్లీలో భూకంపం

ఢిల్లీలో తరచూ భూకంపాలు..భూమి ప్లేట్లు మారడం వల్లే తరచూ భూకంపాలు సాధారణమేనని నిపుణులు వెల్లడి



2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఢిల్లీలో తాజాగా సంభవించిన భూకంపంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందో తెలీక పరుగులు తీశారు. ఇటీవల కాలంలో ఇంత భారీ కుదుపు తామెన్నడూ చూడలేదని కొందరు. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రత కలిగిన ఈ భూకంప కేంద్రం దుర్గాబాయ్ దేశముఖ్ కాలేజీ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సమీపంలో ఉన్నట్టు నేషనల్ సెంటర్ ఆఫ్ సీస్మాలజీ ప్రకటించింది. ప్రజలు కంగారు పడొద్దని ఈ సందర్భంగా మోదీ పిలుపునిచ్చారు. సెఫ్టీ ప్రొటోకాల్స్ అనుసరించాలని అన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని అన్నారు. నిపుణులు చెప్పేదాని ప్రకారం, ఢిల్లీలో భూకంపాలు రావడం అసాధారణమేమీ కాదట. భూకంపం ప్రమాదం రీత్యా నిపుణులు ఢిల్లీని జోన్ 4లో చేర్చారు. ఈ ప్రాంతంలో భూకంపం సంభవించే అవకాశాలు ఎక్కువేనని ప్రాంతీయ విపత్తు నిర్వహణ సంస్థ చెబుతోంది. ఇక్కడ

# వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం

- వంశీని కస్టడీకి కోరుతూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పోలీసుల పిటిషన్
- కోర్టులో బెయిల్ పిటిషన్ వేసిన వల్లభనేని వంశీ
- ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసిన కోర్టు

2



విజయవాడ-నవభూమిబ్యూరో

సత్యవర్ధన్ అనే దళిత వ్యక్తిని కిడ్నాప్ చేశారంటూ వైసీపీ నేత వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రస్తుతం జైల్లో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్

## సురేశ్‌కు సత్తెనపల్లి కోర్టులో

# భారీ ఊరట

- అమరావతి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్న కేసు
- ముందస్తు బెయిల్‌కై సత్తెనపల్లి కోర్టును ఆశ్రయించిన సురేశ్ 2
- ముందస్తు బెయిల్ మంజూరు చేసిన కోర్టు




**సత్తెనపల్లి-నవభూమిప్రతినిధి:** వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సత్తెనపల్లి సివిల్ కోర్టులో ఊరట లభించింది. అమరావతి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్న కేసులో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అమరావతి ఉద్యమం కొనసాగుతున్న సమయంలో అమరావతి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారంటూ 2020 ఫిబ్రవరిలో కేసు నమోదయింది. అమరావతికి చెందిన మహాలక్ష్మి అనే మహిళ ఫిర్యాదు మేరకు నందిగం సురేశ్, లేళ్ల అప్పిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదయింది. కానీ, అరెస్టులు మాత్రం జరగలేదు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నందిగం సురేశ్ పై వరుస

# బంగారం అన్వేషణకు ట్రయల్స్

- 1994లో కర్నూలు జిల్లా గోల్డ్ నిల్వలు ఉన్నట్లుగా జీఎస్ఐ గుర్తింపు
- కర్నూలు జిల్లా జొన్నగిరిలో తొలి ప్రైవేట్ గోల్డ్ ప్రాసెసింగ్ ప్లాంట్
- నేడు ప్లాంట్ ఏర్పాటుపై సర్కార్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయసేకరణ
- బంగారం వెలికితీతకు జియోమైసోర్ సర్వీసెస్ లిమిటెడ్‌కు అనుమతి

2



కర్నూలు-నవభూమిబ్యూరో

ఏపీలో కొన్ని నెలల కిందట బంగారం గనులను గుర్తించటం జరిగింది. కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతంలో మొదటి ప్రైవేటు గోల్డ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో ప్రభుత్వం రేపు అంటే ఫిబ్రవరి 18న ప్రజాభిప్రాయసేకరణకు ఏర్పాట్లు చేస్తోంది. రెండేళ్ల కిందట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన జియోమైసోర్, డెక్కన్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ చివరకు ప్లాంట్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు ప్రారంభించాలని నిర్ణయించటంతో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముందుగా ఫిబ్రవరి 2023లో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించబడగా.. 20 టన్నుల మట్టిని ప్రాసెసింగ్ చేసినప్పుడు దాదాపు 40-50 గ్రాముల వరకు పసిడిని గుర్తించారు. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం ఈ ప్రాంతంలో దాదాపు 750 కేజీల బంగారం వార్షికంగా ప్రాసెసింగ్ చేయవచ్చని తెలుస్తోంది. వాస్తవానికి రెండు దశాబ్ధాల కిందట 1994లో కర్నూలు జిల్లా గోల్డ్ నిల్వలు ఉన్నట్లుగా తొలిసారి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు గుర్తించటం జరిగింది. అయితే దీనిని ముందుకు తీసుకెళ్లటానికి ప్రైవేటు సంస్థలను ఆహ్వానించటం జరిగింది. దీని తర్వాత కేంద్రం 2005లో ఓపెన్ లైసెన్సింగ్ విధానంతో మైనింగ్ లీజు ప్రక్రియను సరళీకరించింది. విదేశీ పెట్టుబడులతో సహా ప్రైవేట్ డెవలపర్‌ల కోసం మరోసారి అన్వేషణ మొదలైంది. ప్రస్తుతం దాదాపు 1500 ఎకరాల విస్తీర్ణంలో పసిడి మైనింగ్ కోసం అనుమతులు లభించాయి. జియోఫిజిసిస్ట్ డాక్టర్ మొదలి హనుమ ప్రసాద్ నేతృత్వంలోని బెంగళూరుకు చెందిన జియోమైసోర్ సర్వీసెస్ లిమిటెడ్ 2013లో

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
మంగళవారం
18 । ఫిబ్రవరి । 2025

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు.. బీజేపీ దూరం.. విత్‌డ్రా యోచనలో బీఆర్ఎస్

**హైదరాబాద్-నవభూమి:** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు సోమవారం ముగిసింది. కాంగ్రెస్ నుంచి ఏడుగురు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. అలాగే ఎమ్ఐఎమ్ నుంచి ఎనిమిది మంది కార్పొరేటర్లు నామినేషన్ వేయనున్నారు. దీంతో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. కాంగ్రెస్ నుంచి బాబా ఫసిద్దిన్, రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, హస్తినాపురం కార్పొరేటర్ బాణోతు సుజాత నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, ఆర్సీ పురం కార్పొరేటర్ పుష్ప నగేష్ కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేశారు.ఎనిమిది మంది ఎమ్ఐఎమ్ కార్పొరేటర్లు, మరో ఇద్దరు కాంగ్రెస్ కార్పొరేటర్లు నామినేషన్ వేయనున్నారు. 15 మంది ఉండనున్న స్టాండింగ్ కమిటీలో ఇరు పార్టీల ఒప్పందంతో కాంగ్రెస్ నుంచి ఏడుగురు, ఎమ్ఐఎమ్ నుంచి ఎనిమిది మంది పోటీకి దిగనున్నారు. అయితే మెజారిటీ సంఖ్యా బలం లేదని స్టాండింగ్ కమిటీ ఎన్నికకు దూరంగా ఉండాలని బీజేపీ నిర్ణయించింది. బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. అయితే సంఖ్యాబలం లేకపోవడంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకునే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ నామినేషన్ల పర్వం నేటితో ముగియనుంది. మొత్తం 15 మంది స్టాండింగ్ కమిటీ నామినేషన్లకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ నుంచి 7గురు నామినేషన్ వేయగా, ఎంఐఎం నుంచి ఎనిమిది మంది కాసేపట్లో నామినేషన్ వేయనున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి 3 రోజుల క్రితం ఇద్దరు నామినేషన్ వేశారు. సంఖ్యాబలం లేకపోవడంతో 41 మంది బీజేపీ కార్పొరేటర్లు ఉన్నప్పటికీ నామినేషన్ వేసేందుకు వెనుకడుగు వేశారు. ఈ నేపథ్యంలో స్టాండింగ్ కమిటీ ఎన్నిక నుంచి బీజేపీ కార్పొరేటర్లు వైదొలిగారు.



## రూపాయి ఖర్చు లేకుండా పెళ్లి.. జస్ట్ 2 నిమిషాల్లోనే ఒక్కటయ్యారు..!



**హైదరాబాద్-నవభూమి:**తెలుగులో 'పెళ్లి చేసి చూడు.. ఇల్లు కట్టి చూడు' అనే ఓ సామెత ఉంటుంది. దానర్థం.. పెళ్లి, ఇల్లు అంత సులభంగా అయ్యేవి కావని. ఇల్లు తక్కువ ఖర్చుతో, ఒక్కరోజులో అయిపోయే పని కాదని.. పెళ్లి తంతు కూడా అలాగే ఉంటుందని చెప్పేందుకు ఈ సామెతను వాడుతుంటారు. నిజమే మరి.. ఈ రోజుల్లో పెళ్లి అంటే ఎంత హడావుడి ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పెళ్లి చూపుల మ్నెదలుకొని.. పెళ్లి తర్వాత 16 రోజుల పండగ వరకు నానా హడావుడి ఉంటుంది.పెళ్లి తర్వాత ఎంగేజ్‌మెంట్, ఫ్రీ వెడ్డింగ్ షూట్స్, పెళ్లి పత్రికలు పంచటం, సంగీత్, పెళ్లికి పంక్షన్ హాల్స్ బుక్ చేయటం, ఘనంగా పెళ్లి జరిపించటం, ఆ తర్వాత బరాత్, అనంతరం రిసెప్షన్. ఇలా చెప్పుకుంటూ పోతే పెళ్లి తంతు మామూలుగా ఉండదు. హంగూ ఆర్భాటాలతో పెళ్లిళ్లు ఆడంబరంగా జరుగుతుంటాయి. కొందరు పెళ్లిళ్ల కోసం లక్షలు కోట్లు ఖర్చు చేస్తుంటారు. అయితే ఓ జంట మాత్రం ఎలాంటి హడావుడి లేకుండా జస్ట్ రెండు నిమిషాల్లోనే ఒక్కటైంది. పెళ్లి చేసుకోవటం ఇంత సింపులా..? అనే విధంగా రూపాయి ఖర్చు లేకుండా కేవలం రెండంటే రెండు నిమిషాల్లోనే పెళ్లి తంతును ముగించారు.వివరాల్లోకి వెళితే.. ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన సర్వేశ్వరానంద్ కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చాడు. ప్రముఖ ఈ కామర్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ఇక్కడే స్థిరపడ్డాడు. కర్ణాటకకు చెందిన శ్రీవాణి గాయత్రి శంషాబాద్‌లోని ఓ నర్సరీలో పనిచేస్తుంది. వీరిద్దరూ తరుచూ కన్హా శాంతివనం వెళ్లేవారు. అక్కడే వారికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరి మనసులు కలవడంతో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు.ఎటువంటి హడావుడి లేకుండా చాలా సింపుల్‌గా ఒక్కటవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆదివారం (ఫిబ్రవరి 16)న ఉదయం శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో రూపాయి ఖర్చు లేకుండా పెళ్లి చేసుకున్నారు. అక్కడి సెంటర్‌లో దాజీ (కమలేష్ డి పటేల్) సమక్షంలో ఉంగరాలు, పూలదండలు మార్చుకున్నారు. వధువు శ్రీవాణి మెడలో వరుడు సర్వేశ్వరానంద్ తాళి కట్టాడు. వేదిక దిగేందుకు వేసిన అడుగులే వారికి ఏడడుగులయ్యాయి. ఇలా కేవలం రెండంటే రెండు నిమిషాల్లోనే చాలా సింపుల్‌గా పెళ్లి తంతును ముగించి ఒక్కటయ్యారు.

## ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్: ఆర్టీసీ ఎండీ



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. దీని వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మహిళలు మక్కువ చూపుతున్నారు. అదీకాక.. మహిళ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రభుత్వానికి భారీగా నగదు వస్తుందంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.అదే విధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్‌ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు- హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో టికెట్లు ముందస్తు రిజర్వేషన్ కోసం https: //tgsrtcbus.in వెబ్ సైట్‌ని సందర్శించాలని సూచించారు.దేశంలో అది పెద్ద నగరాల్లో బెంగళూరు ఒకటి. అక్కడ సైతం తెలంగాణ ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. అలాగే పలువురు వ్యాపార నిమిత్తం తరచూ కర్ణాటక రాజధాని బెంగుళూరు వెళ్లి వస్తూ ఉంటారు. అంతేకాదు.. ప్రభుత్వ కొలువులు నిర్వహించే ఉన్నతాధికారులు సైతం అక్కడ ఉన్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ రాయితీని తీసుకు వచ్చారని సమాచారం. మరోవైపు శని, ఆదివారాలు సెలవులు. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లి వచ్చారు అత్యధికంగా ఉంటారు.అలాంటి వారు.. ఈ రాయితీ పథకాన్ని వినియోగించుకొంటే వారికి నగదు ఆదా అవుతోందని ఆర్టీసీ అధికారులు వివరిస్తున్నారు. ఇంకోవైపు.. హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో సైతం ఈ తరహా ప్రవేశపెట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. అదీకాక ఇప్పటికే ఆర్టీసీ ఎండీ, వైస్ చైర్మన్ వి.సి. సజ్జనార్.. హైదరాబాద్ - బెంగళూరు మార్గంలో ప్రయాణికులకు రాయితీ కల్పిస్తున్నట్లు.. ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అందుకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అల్వాల్‌లో హృదయ విదారక ఘటన..



**హైదరాబాద్-నవభూమి:**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హృదయ విదారక ఘటన జరిగింది. అప్పుడే పుట్టిన బిడ్డను ఆ కసాయి తల్లి రోడ్డుపై వదిలేసింది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూదేవినగర్ పోచమ్మ ఆలయం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన పసిగుడ్డును రక్తపు మరకలతోనే పేపర్లో చుట్టి రోడ్డుపై వదిలేసింది. అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పసికందును హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. శిశువును రోడ్డుపై ఎవరు వదిలేసి వెళ్లారు అన్న అంశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముస్లిం ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..



**హైదరాబాద్-నవభూమి:**ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. రంజాన్ మాసం సందర్భంగా.. ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. వారి మతపరమైన ఆచారాలను పాటించేందుకు వీలుగా.. రోజువారీ విధుల సమయాన్ని ఒక గంట తగ్గించి.. ముందుగా ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. ప్రభుత్వం కల్పిస్తోన్న ఈ తాజా వెసులుబాటు.. మార్చి 2 నుంచి మార్చి 31 వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ వర్కర్లు సహా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న అందరు ముస్లిం సిబ్బందికి వర్తించనుంది.అయితే.. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో.. ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయి.. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనే అవకాశం దొరకుతుంది. అయితే.. ముస్లిం ఉద్యోగుల మతపరమైన ఆచారాలను గౌరవిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది.. ఈ విధంగా పని సమయాల్లో సడలింపు ఇస్తుండగా.. ఆ సంప్రదాయాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కూడా కొనసాగిస్తోంది.మరోవైపు.. ముస్లింల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రంజాన్ వేడుకల నిర్వహణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని.. గత ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పేరుతో కానుకలు కూడా అందించేది. అయితే.. ఇప్పుడు కూడా.. ముస్లిం కుటుంబాలకు వారి అవసరాలకు అనుగుణంగా.. ప్రత్యేక రేషన్ సరఫరా, మసీదుల వద్ద వసతులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రంజాన్ మాసంలో మతపరమైన కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించినట్టు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ విధుల నుంచి ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ.. సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. గత ప్రభుత్వం అందించినట్టుగా రంజాన్ తోఫాలాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా ప్రత్యేక కానుకలు ఏమైనా అందిస్తుందా లేదా.. అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.

## కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభం.. మొదట ఆ జిల్లాల్లోనే.. సీఎం రేవంత్ భారీ శుభవార్త



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ వాసులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ శుభవార్త వినిపించింది. తెలంగాణ ప్రజలంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత త్వరగా మొదలుపెట్టేందుకు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పౌరసరఫరా శాఖ, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాటు చేయాలి ఆదేశించిన రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు.మరోవైపు.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మీ-సేవా కేంద్రాల్లో పెద్ద ఎత్తున రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్న నేపథ్యంలో.. ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆయా జిల్లాల్లో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని.. ఆ జిల్లాలు మినహా మిగతా జిల్లాల్లో రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా.. కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన పలు డిజైన్లను రేవంత్ రెడ్డి పరిశీలించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో.. ఎలక్షన్ కోడ్ ఉన్న జిల్లాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో మొదటగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. కాగా.. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా.. వరంగల్- ఖమ్మం- నల్గొండ జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరగబోతోంది. కాగా.. ఆయా జిల్లాల్లో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు.. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు మీ-సేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నట్టు అధికారులు చెప్తున్నారు. అయితే.. ఈ దరఖాస్తులన్నింటిని పరిశీలించి.. క్షేత్రస్థాయిలో సర్వే చేసి.. అప్పుడు అందులో నుంచి అర్హులను ఎంపిక చేసేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ముందుగా తయారు చేసిన జాబితాల్లోని అర్హులకు కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# జనసంద్రంగా పెద్దగట్టు

(1వపేజీ తరువాయి)నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు.
కాగా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్ద గట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.
ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని గొర్రెలకు అలంకరణ చేసి లింగమంతుల స్వామి గుడి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు. కుటుంబ సభ్యులంతా ప్రదక్షణలో పాల్గొన్నారు. అనంతరం గుట్టపైన జంతు బలులు జరిగాయి. సోమవారం ఆరు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.
సోమవారం తెల్లవారుజాము నుంచి గుట్ట వద్ద భక్తులు పసుపు, కుంకుమతో బోనాన్ని అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి దేవుళ్లకు బోనాలు సమర్పిస్తారు. బోనాల సమర్పణ సందర్భంగా ఆలయం కిటకిటలాడనుంది. పెద్దసంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా. ఇందుకు తగ్గట్టుగా అధికారులు, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

## కుంభమేళా పొడిగింపు లేనట్లే

(1వపేజీ తరువాయి)అవకాశం ఉందంటూ ప్రచారం మొదలైంది. అయితే, ప్రభుత్వం మాత్రం పొడిగింపు ఆలోచన లేదని తేల్చి చెబుతోంది. ముందుగా నిర్ణయించిన ప్రకారమే ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి రోజునే కుంభమేళా ముగుస్తుందని అధికారులు స్పష్టం చేసారు. ఇక.. ఈ రోజు తెలుగు రాష్ట్రాలకు పలువురు ప్రముఖులు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగింపు సమయం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీకి అనుగుణంగా తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే, ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

## బంగారం అన్వేషణకు ట్రయల్స్

(1వపేజీ తరువాయి)జొన్నగిరి మండలంలో బంగారం అన్వేషణ కోసం ట్రయల్స్ ప్రారంభించడానికి ప్రాథమిక లైసెన్స్‌ను పొందింది. పైలట్ ప్రాజెక్ట్ కోసం కూడా అన్ని అనుమతులు పొందడానికి సంస్థకు ఒక దశాబ్దం పట్టింది. ఇంత ఆలస్యం తర్వాత 2021లో బంగారు మైనింగ్ ట్రయల్స్‌ను ప్రారంభించింది. డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ జియోమైసోర్‌లో దాదాపు 40 శాతం వాటాను కొనుగోలు చేసి అన్వేషణ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో దాదాపు 30 వేల బోర్ వెల్లతో ట్రయల్స్ నిర్వహించటం జరిగింది.

### ఫామ్‌హౌస్ కేసు.. పోలీసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వివరణ

**హైదరాబాద్-నవభూమి:** ఫామ్‌హౌస్‌లో కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు వివరణ ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ఫామ్ హౌస్ ఎమ్మెల్సీది కావడంతో పోలీసులు నోటీసులు ఇచ్చారు. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని, అలాగే ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు.

## ఎల్బీ నగర్ డీసీపీకి ఉద్యోగం పార్ట్‌టైం.. ల్యాండ్ సెటిల్మెంట్లు ఫుల్‌టైం

### మీడియాతో చిట్‌చాట్‌లో మధుయాష్కీగౌడ్



**హైదరాబాద్-నవభూమి:** అధికారుల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పింది నిజమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఎల్బీనగర్ డీసీపీ ఫుల్ టైం ల్యాండ్ సెటిల్మెంట్లు.. పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడని ఆరోపించారు. ఓ భూ వివాదంలో తలదూర్చి.. సెటిల్‌మెంట్ చేస్తానంటూ ఒత్తిడి తెస్తున్నారన్నారు. భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడానికి పోలీసులకు ఏం పనని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఆ అధికారి మారితే మంచిదని, లేనిపక్షంలో ఆయనపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్.. గాడి తప్పిన బండిలాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారని కితాబునిచ్చారు.

## కౌన్ బనేగా ఢిల్లీ సీఎం?

(1వపేజీ తరువాయి)ఇదిలా ఉండగా.. పార్టీ అధిష్ఠానం ఒక మహిళను లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఎంచుకునే అవకాశం ఉందని పార్టీ నాయకులు సూచనప్రాయంగా చెబుతున్నారు. గ్రేటర్ కైలాష్ లో ఆప్ అభ్యర్థి సౌరభ్ భరద్వాజ్ ను ఓడించి గెలిచిన శిఖా రాయ్ కూడా సీఎం పదవికి పరిగణించబడుతున్నట్లు సమాచారం. మంత్రి పదవులకు 15 మంది పేర్లు షార్ట్ లిస్ట్ కీలక మంత్రి పదవులకు 15 మంది ఎమ్మెల్యేలను షార్ట్ లిస్ట్ చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ కొత్త ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి ఉండే అవకాశం లేదని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ విషయాన్ని ఖరారు చేసేందుకు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర బీజేపీ అగ్రనాయకుల సమావేశం కానున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 70 స్థానాలకు గానూ 48 సీట్లను గెలుచుకుంది. ఫిబ్రవరి 8న ప్రకటించిన ఢిల్లీ ఫలితాల్లో 10 సంవత్సరాలకు పైగా పాలించిన ఆప్ కేవలం 22 సీట్లను మాత్రమే గెలుచుకున్న సంగతి తెలిసిందే. 1993 తర్వాత తొలిసారిగా ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది.

## సీఎంను మార్చం

(1వపేజీ తరువాయి)తెలంగాణ ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం, మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలహీనుల వైపు నిలబడుతుం దన్నారు. తాము ఎప్పుడూ ఓబీసీలకు వ్యతిరేకం కాదని ఆయన అన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీ

(1వపేజీ తరువాయి)రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించారు.
కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారితో పాటు తమ రేషన్ కార్డులో కొత్తగా సభ్యులను చేర్చేందుకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## కొత్త ఈసీగా జ్ఞానేశ్

(1వపేజీ తరువాయి)26వ ఎన్నికల ప్రధాన. కమిషనర్‌గా నియమితులైన జ్ఞానేశ్ కుమార్.. 2029 జనవరి 26 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. మరోవైపు డాక్టర్. వివేక్ జోషి ఎన్నికల కమిషనర్ నియమితులయ్యారు.
**కేరళ కేడర్..**జ్ఞానేశ్ కుమార్ కేరళ కేడర్కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన.. ముగ్గురు కమిషనర్లలో రెండో సీనియర్గా కొనసాగుతున్నారు. మరో కమిషనర్గా ఉన్న సుఖ్బీర్ సింగ్ సాందూ ఉత్తరాఖండ్ కేడర్కు చెందినవారు. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హోంశాఖలో వివిధ విభాగాల్లో పనిచేశారు. కశ్మీర్ డివిజన్ జాయింట్ సెక్రటరీగా ఉన్న ఆయన.. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన ముసాయిదా బిల్లు రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. సుప్రీంకోర్టులో అయోధ్య రామజన్మభూమి కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను నిర్వహణ బాధ్యత వహించారు. గతేడాది జనవరిలో కేంద్ర సర్వీసుల నుంచి పదవీ విరమణ పొందారు.

## వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం

(1వపేజీ తరువాయి)వేశారు.
ఇదే సమయంలో వంశీ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నానని... జైల్లో తనకు బెడ్ ఇప్పించాలని, ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని, ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని పిటిషన్‌లో కోరారు. తనపై కుట్రపూరితంగా, కక్షపూరితంగా కేసు పెట్టారని పేర్కొన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశాననేది తనపై అక్రమంగా పెట్టిన కేసు అని చెప్పారు. ఇద్దరి పిటిషన్లను కోర్టు విచారణకు స్వీకరించింది. ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.జైల్లో వల్లభనేని వంశీ నేలపైనే పడుకుంటున్న సంగతి తెలిసిందే. ఆయన ఉంటున్న సెల్ వద్ద పోలీసులు బందోబస్తును పెంచారు. వంశీ బయటకు కనపడకుండా సెల్‌కు అడ్డంగా పరదా కట్టారు. జైల్లో బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారు ఉండటంతో... వారి నుంచి వంశీకి అపాయం కలగకుండా జైలు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## సురేశ్‌కు సత్తెనపల్లి కోర్టులో భారీ ఊరట

(1వపేజీ తరువాయి)కేసులు నమోదయ్యాయి. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో ఇటీవలే ఆయన బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ కేసులో కూడా ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిల్ కోసం ఆయన కోర్టును ఆశ్రయించారు. ఈ మధ్యాహ్నం ఆయన కోర్టులో లొంగిపోయారు. ఆయన తరపు న్యాయవాదులు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో చికిత్స కోసం బయట ఉన్న నందిగం సురేశ్ కు ఈ కేసులో కూడా బెయిల్ లభించింది.

## ఢిల్లీలో భూకంపం

(1వపేజీ తరువాయి)సగటున రిక్టర్ స్కేలుపై 5 నుంచి 5 తీవ్రత కలిగిన భూకంపాలు వచ్చే అవకాశం ఉంది. అప్పుడప్పుడు ఈ తీవ్ర 7, 8 పాయింట్లకు చేరొచ్చు. అయితే, ఈ వర్గీకరణ స్థిరం కాదని, అక్కడి భౌగోళిక స్వాభం మార్పులకు లోనవుతుందని నిపుణులు చెబుతున్నారు. 1720 నుంచి ఇప్పటివరకూ ఢిల్లీలో 5.5 పాయింట్లు, ఆపై తీవ్రత కలిగిన భూకంపాలు ఐదు సార్లు సంభవించాయి.
భూఉపలితరం పలు చిన్న పెద్దా భూఫలకాలతో రూపొందింది. ఇవి నిత్యం ఒకదానితో ఒకటి ఢీకుంటూ ఉంటాయి. ఫలితంగా భూకంపాలు సంభవిస్తాయి. ఇక ఉత్తరాదిన భారత ఉపఖండ భూఫలకం, యూరేషియన్ ఫలకంతో నిత్యం ఒరిపిడికి లోనుకావడంతో ఉత్తర భారతంలో భూకంపాల అవకాశం ఎక్కువ. దీనికి తోడు దేశ రాజధానిలో అనేక భవనాలను భూకంపాలను తట్టుకునేలా నిర్మించలేదు. దీనికి అధిక జన సాంద్రత లోను కావడంతో ఇక్కడ భూకంపం తాలూకు నష్టం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రభుత్వం ప్రకారం, భూకంప తీవ్రతను అనుసరించి భారత భూభాగాన్ని జోన్ 2 నుంచి జోన్ 5 వరకూ నాలుగు కేటగిరీలుగా వర్గీకరించారు. జోన్ 5 భూకంప తీవ్రత అత్యధికంగా జోన్ 2లో అత్యల్పంగా ఉంటుంది. దేశ భూభాగంలో 30 శాతం మూడో జోన్‌లో, 11 శాతం ఐదో జోన్‌లో, 18 శాతం ఐదో జోన్‌లో, మిగతా భూభాగం రెండో జోన్‌లో ఉంది.




# రైళ్ల పేర్లలో గందరగోళం వల్లే!



**న్యూఢిల్లీ-నవభూమి:**న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటనకు.. రైళ్ల పేర్లలో చోటుచేసుకున్న గందరగోళమే కారణమని భావిస్తున్నారు. ప్లాట్‌ఫాంపైకి రైలు రాకపై మైకులో రైల్వే సిబ్బంది చేసిన ప్రకటనతో ప్రయాణికులు తికమక పడటం వల్లే తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడం, ఈ క్రమంలో శనివారం రాత్రి ప్లాట్ ఫామ్‌ల వద్ద తొక్కిసలాట జరగడం తెలిసిందే. కాగా, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 18కి చేరింది. వీరిలో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో 12 మంది గాయపడ్డారు. దీనిపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా.. ప్రయాగ్‌రాజ్ స్పెషల్, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అనే రైళ్ల పేర్ల విషయంలో గందరగోళం తలెత్తడం వల్లే ఘటన జరిగిందని భావిస్తున్నారు. వారు చెబుతున్న వివరాల ప్రకారం.. మహాకుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 16వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందంటూ రైల్వే సిబ్బంది మైకులో ప్రకటించారు. అయితే అప్పటికే 14వ నంబరు ప్లాట్‌ఫాం పైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఉంది. ఆ రైలు ఎక్కాల్సిన ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఆ ప్లాట్‌ఫాం వద్ద ఉన్నారు. కానీ, సిబ్బంది ప్రకటనతో.. తాము వెళ్లాల్సిన రైలు 16వ ప్లాట్‌ఫాంపైకి వచ్చిందని భావించి ఒక్కసారిగా అక్కడికి పరుగులు తీశారు. దీంతో గందరగోళం చోటుచేసుకొని తొక్కిసలాట జరిగింది.



## చార్‌ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్ వివరాలు ఇవే




**న్యూఢిల్లీ-నవభూమి:** భక్తులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చార్‌ధామ్ యాత్ర కొద్ది నెలల్లో ప్రారంభం కానుంది. ప్రతి ఏటా జరిగే ఈ యాత్రలో లక్షలాది మంది భక్తులు గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ చేరుకుంటారు. ఏప్రిల్ 30న గంగోత్రి, యమునోత్రి దేవాలయాల ద్వారాలు తెరుచుకోనున్నాయి. బద్రీనాథ్ ద్వారాలు మే 4న తెరుచుకోనుండగా, కేదార్‌నాథ్ ప్రకటన మాత్రం మహాశివరాత్రి నాడు ఉండొచ్చని సమాచారం. యాత్రకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ విధానాల్లో పేర్లను నమోదు చేసుకునేందుకు భక్తులకు అవకాశం ఉంటుంది. రిజిస్ట్రేషన్ ప్రారంభమైన మొదటి 15 రోజులు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ఆ తరువాత డిమాండ్‌ను బట్టి అధికారులు ఈ వేళల్లో మార్పులు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం హరిద్వార్, రిషికేశ్‌లల్లో 20 రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వికాస్ నగరంలో మరో 15 సెంటర్లు ఏర్పాటు చేస్తారు. ఇక యూపీ ప్రభుత్వ వెబ్‌సైట్ registrationandtouristcare.uk.gov ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో పేర్ల నమోదు ప్రారంభం కానుంది. హిమాలయాల్లో సంక్లిష్టమైన మార్గంలో సాగే ఈ యాత్రకు ముందస్తుగా పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలని అనుభవజ్ఞులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా యాత్రికులు తమ పేర్లను రిజిసర్ట్ చేసుకోవాలని సూచిస్తున్నారు. భారత పురాణాలు ప్రకారం, చార్‌ధామ్ యాత్రలో పాల్గొన్న భక్తులు సకల పాపాల నుంచి విముక్తి పొందుతారు. జనన మరణాల వలయం నుంచి బయటపడి భవంతుడిలో ఐక్యమవుతారు. హిందూ సంప్రదాయంలో చార్‌ధామ్ యాత్ర అత్యంత విశిష్టమైనది.

**చార్‌ధామ్ యాత్ర విశేషాలు**

యమున మాత కొలువుదీరిన యమునోత్రి దేవాలయం ఉత్తరకాశీ జిల్లాలో ఉంది. ఈ దేవాలయాన్ని టెహ్రీ ఘర్వాల్‌కు చెందిన మహారాజా ప్రతాప్ సింగ్ నిర్మించారు. జానకీ ఛట్టీ నుంచి భక్తులు కాలినడకన 6 కిలోమీటర్లు ప్రయాణించి ఈ దేవాలయానికి చేరుకుంటారు. ఇక గంగోత్రీ దేవాలయం సముద్రమట్టానికి 3,048 మీటర్ల ఎత్తులో ఉంది. గంగా మాత కొలువుదీన ఈ దేవాలయం అత్యంత పవిత్రమైనది. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన కేదార్‌నాథ్ దేవాలయం ప్రాముఖ్యతను మాటల్లో వర్ణించడం అసాధ్యం. పురాణాల ప్రకారం, పాండవులు ఈ దేవాలయాన్ని నిర్మించారట. ఆ తరువాత ఆది శంకరాచార్యుల సారథ్యంలో దేవాలయానికి ప్రస్తుతమున్న స్థితిలోకి మార్పులు చేశారు. శ్రీమహావిష్ణువు అవతారమైన బద్రీనాథుడు కొలువుదీరిన బద్రీనాథ్ దేవాలయం వేదకాలంలో ఉనికిలోకి వచ్చిందంటారు. ఆ తరువాత తొమ్మిదో శతాబ్దంలో దేవాలయానికి అనేక మార్పులు చేసినప్పటికీ గర్భగుడికి మాత్రం నాటి నుంచి నేటి వరకూ ఎటువంటి మార్పుల చేయకపోవడం ఈ దేవాలయం ప్రత్యేకత.

## యూఎస్ఏఐడీ అతిపెద్ద స్కామ్.. ప్రధాన మంత్రి సలహాదారు కామెంట్



**న్యూఢిల్లీ-నవభూమి:** వివిధ దేశాల్లో అభివృద్ధికార్యకలాపాలకు ఆర్థికసాయం అందించే అమెరికా విభాగం యూఎస్ఏఐడీ చరిత్రలో అతిపెద్ద స్కామ్ అని ప్రధాని నరేంద్ర మోదీ సలహాదారు సంజీవ్ సన్యాల్ అభివర్ణించారు. భారత్‌లో ఓటింగ్ శాతాన్ని ప్రభావితం చేసేందుకు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల యూఎస్ఏఐడీ నిధులను రద్దు చేస్తున్నట్టు అమెరికా పొదుపు చర్యల శాఖ డోజ్ తాజాగా ప్రకటించడంపై సన్యాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు

అమెరికా డోజ్ శాఖ ప్రకటన భారత్‌లో ప్రకంపనలు రేపుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే స్పందించిన బీజేపీ భారత రాజకీయ వ్యవహారాల్లో విదేశీ శక్తులు జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ప్రధాని ఆర్థిక సలహా మండలి సభ్యులు సంజీవ్ సన్యాల్ కూడా స్పందించారు. చరిత్రలో యూఎస్ఏఐడీ అతిపెద్ద స్కామ్ అని అన్నారు. ఈ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో తనకు తెలుసుకోవాలని ఉన్నట్టు వ్యాఖ్యానించారు. ఈ ఉదంతంపై మాజీ ఎన్నికల కమిషనర్ ఎస్వై ఖురేషీ కూడా స్పందించారు. భారత్‌లో ఓటింగ్ శాతాన్ని ప్రభావితం చేసేందుకు అమెరికా నిధులు పంపించిందన్న వార్తల్లో వీసమెత్తు నిజం కూడా లేదని అన్నారు. "2012లో ఈసీఐ ఓ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుందున్న వార్తలు మీడియాలో వచ్చాయి. అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘంలో నేను ఉన్నాను" అని ఆయన చెప్పారు. శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు కోసం 2012లో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ (ఐఎఫ్ఈఎస్) సంస్థతో కేంద్ర ఎన్నికల కమిషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ఆయన వివరించారు. ఇలా అనేక సంస్థలతో ఎమ్ఓయూలు ఉంటాయని చెప్పారు. ఇక ఐఎఫ్ఈఎస్‌తో ఎమ్ఓయూలో నిధుల ప్రస్తావన లేనేలేదని స్పష్టం చేశారు.

భారత్‌కు డోజ్ శాఖ నిధుల రద్దుపై బీజేపీ జాతీయ ప్రతినిధి అమిత్ మాల్వీయ ఆదివారం స్పందిస్తూ.. విదేశీ శక్తులు వ్యవస్థాగత స్థాయిలో భారత సంస్థల్లోకి చొరబడ్డాయని ఆరోపించారు. ప్రపంచంలో వివిధ అంశాలను ప్రభావితం చేసేందుకు బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సోరోస్ ప్రయత్నాలపై కూడా ఫైరయ్యారు. భారత ఎన్నికల ప్రక్రియ ఆయన నీడలోకి వచ్చేసిందని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం.. భారత వ్యవస్థల్లోకి దేశ ప్రయోజనాలు వ్యతిరేకించే విదేశీ శక్తులు చొరబడేందుకు సహకరించినట్టు దీని ద్వారా క్రమంగా స్పష్టమవుతోంది. భారత్‌ను బలహీనం చేసేందుకు ఈ శక్తులు యత్నించాయి" అని కామెంట్ చేశారు. ఇక పొదుపు చర్యల్లో భాగంగా డోజ్ శాఖ ప్రధానంగా యూఎస్ఏఐడీని టార్గెట్ చేస్తోంది. ఆ సంస్థకు కేటాయించిన నిధుల్లో భారీగా కోత పెట్టింది.

# ఇప్పటి వరకూ జరిగింది చాలు.. ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రార్థన స్థలాల అంశంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం 1991 కింద దాఖలైన పిటిషన్లపై సోమవారం నాటి విచారణ సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం... 'ఇప్పటి వరకూ జరిగింది చాలు... ఇలాంటి పిటిషన్లకు ముగింపు ఉండాలి' అని వ్యాఖ్యానించింది. దీనికి సంబంధించి కొత్త పిటిషన్లను విచారణ చేపట్టబోమని జస్టిస్ ఖన్నా స్పష్టం చేశారు. అయితే అదనపు అంశాలను జోడించి కొత్త పిటిషన్ దాఖలు చేయడానికి మాత్రం అనుమతించింది. కానీ, ఇప్పటివరకు దాఖలైన కొత్త పిటిషన్లపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా మందిరం-మసీదు వివాదాలు పుట్టుకొస్తున్నాయి. అయోధ్య వివాదం ముగిసిన తర్వాత కాశీ విశ్వనాథ్-జ్ఞానవాపీ, శ్రీకృష్ణ జన్మస్థలం- మధుర ఈద్గావ్, తాజాగా శంభాల్ దర్గా వంటి వివాదాలు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో కాంగ్రెస్, మజ్లిస్‌తో పాటు పలు రాజకీయ పార్టీలు ప్రార్థనా స్థలాల చట్టం 1991ను కఠినంగా అమలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశాయి. ఈ పిటిషన్ల తరఫున సీనియర్ లాయర్ వికాస్ సింగ్ వాదనలు వినిపిస్తున్నారు. తాజాగా, సోమవారం నాటి విచారణలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో కొత్త పిటిషన్లు వేయడానికి అనుమతించామని, కానీ ఇలాంటి వ్యాజ్యాలకు ఒక పరిమితి ఉండాలని సూచించింది.. ప్రార్థన స్థలాలకు సంబంధించిన పిటిషన్లు దాఖలు చేస్తే.. అందులో కొత్త అంశాలను జోడించాలని పేర్కొంది. అలా అయితేనే వాటిని విచారణకు స్వీకరిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది. కాగా, 1991 ప్రార్థనా స్థలాల పరిరక్షణ చట్టం ప్రకారం.. 1947 అంటే స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలోని ఉన్న ప్రార్థనా స్థలాల యథాతథ స్థితిని కొనసాగించాలి. అయితే, దీనిని నుంచి అయోధ్య రామమందిరం-బాబ్రీ మసీదు వివాదాన్ని మినహాయించారు. కాగా, ఈ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ ముందుగా అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ వ్యాజ్యం దాఖలు చేశారు, అయితే గతేడాది ఏకంగా మసీదులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ హిందూ పార్టీలు దాఖలు చేసిన 18 వ్యాజ్యాలను మందిర-మసీదు వివాదాలకు సంబంధించిన అన్ని కేసులతో కలిపి విచారణ చేపట్టింది. వీటిలో షాహి ఇద్గా-కృష్ణ జన్మభూమి, కాశీ విశ్వనాథ్-జ్ఞానవాపి మసీదు, సంభాల్ మసీదు వంటి కొత్త కొత్త వివాదాలు ఉన్నాయి.

# పార్లమెంటు సాక్షిగా ఎంపీ పచ్చి అబద్ధాలు



**సింగపూర్-నవభూమి:**సింగపూర్‌లోని భారత సంతతి నేత ప్రీతమ్ సింగ్‌కు అక్కడి న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ప్రతిపక్ష నేతగా ఉన్న ఈయన.. పార్లమెంటు సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పినట్లు అభియోగాలు రాగా.. కోర్టు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే ప్రీతమ్ సింగ్ చెప్పినవన్నీ అబద్ధాలని రుజువు కాగా.. అతడిని దోషిగా ప్రకటించింది. అలాగే 14 వేల డాలర్ల సింగపూర్ కరెన్సీని (ఇండియా కరెన్సీ ప్రకారం రూ.9 లక్షలు) జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అయితే ఈ శిక్ష వల్ల అతడి ఎంపీ పదవిపై అనర్హతా వేటు పడే అవకాశం ఉందని కొందరు చెబుతుండగా.. అలా జరిగే ఛాన్సే లేదని మరికొంత మంది చెబుతున్నారు. మరి ఈ పూర్తి కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ప్రీతమ్ సింగ్ మాజీ సహోద్యోగి రయిసా ఖాన్ 2021లో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో అబద్ధాలు చెప్పారు. ముఖ్యంగా తను ఓ అత్యాచార బాధితురాలితో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లానని.. రెండుసార్లు తెలిపారు. అక్కడే ఓ పోలీసు అధికారి బాధితురాలి దుస్తులు, మద్యం సేవించడంపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం చూశానని వివరించారు. కానీ అవన్నీ తప్పుడు వార్తలేనని ప్రజాప్రతినిధులు కామెంట్లు చేశారు. ఈక్రమంలోనే ఆమెపై కేసు నమోదు అయింది. అవన్నీ తప్పుడు వార్తలేనని, తాను నిజంగానే అబద్ధం చెప్పినట్లు రయిసా ఖాన్.. ఎంపీ ప్రీతమ్ సింగ్‌కు వివరించింది. ఇవి తప్పని చెబితే పార్టీ పరువు పోతుందని భావించిన సింగ్.. ఇదే అబద్ధాన్ని చెబుతూ మాట్లాడాలని చెప్పారట. అయితే సెప్టెంబర్ నెలలో రెండోసారి పార్లమెంట్ సమావేశాలు జరగ్గా.. షింగిల్స్ వ్యాధి కారణంగా రయిసా ఖాన్ సమావేశాలకు హాజరు కాలేకపోయారు. కానీ అక్టోబర్ 3వ తేదీన మళ్లీ ఆమెను కలిసి మరుసటి రోజు జరిగి సమావేశాల్లో అబద్ధమే చెప్పాలని ప్రీతమ్ సింగ్ తెలిపారట. ఈక్రమంలోనే రయిసా ఖాన్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేసింది. ఆపై ప్రీతమ్ సింగ్ ఆమెతో చెప్పిన విషయాలను మీడియా వేదికగా వెల్లడించింది. దీంతో 2024 మార్చి 19వ తేదీన సింగ్‌పై కేసు నమోదు అయింది. ఈక్రమంలోనే విచారణ చేపట్టిన స్థానిక న్యాయస్థానం.. ప్రీతమ్ సింగ్ తప్పు చేసినట్లు నిర్ధారించింది. ఆపై 14,000 డాలర్లు (సింగపూర్ కరెన్సీ) జరిమానా విధించింది. అయితే ఈ కేసు వల్ల అతడు పదవీపై వేటు పడుతుందని అంతా అనుకుంటున్నారు. కానీ సింగపూర్ రాజ్యాంగం ప్రకారం.. కనీసం 10 వేల డాలర్లు (సింగపూర్ కరెన్సీ), ఏడాది జైలు శిక్ష పడితేనే ఏ ఎంపీ అయినా పదవిని కోల్పోవచ్చని.. లేదా ఐదేళ్ల పాటు పదవికి పోటీ చేయకుండా నిషేధించవచ్చని సమాచారం. అయితే ప్రీతమ్ సింగ్‌కు జరిమానా మాత్రమే పడగా.. ఒకే నేరం కిందకు వస్తుందని అనర్హత వేటు పడే అవకాశం లేదని తెలుస్తోంది.

## ప్రధాని మోదీ, భర్త అంబానీపై ప్రశ్న.. నీతా మాస్ రిప్లైకి వీక్షకుల హ్యాట్సాఫ్!



**న్యూఢిల్లీ-నవభూమి:**హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్ 2025లో జరిగిన ర్యాపిడ్ ఫైర్‌లో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీకి ఊహించని ప్రశ్న ఎదురైంది. ఇందుకు ఏ మాత్రం తడుముకోకుండా చమత్కారం జోడించి ఆమె ఇచ్చిన సమాధానం విని సమావేశానికి హాజరైన వీక్షకులు వారెవ్వా అంటూ హ్యాట్సాఫ్ చెప్పారు. ఇంతకీ ఆమె ఏమని సమాధానం చెప్పారంటే..

రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ఈనెల 15, 16 తేదీల్లో జరిగిన హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్ 2025కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉపన్యాసం ఇచ్చిన ఆమె, ఒక రాపిడ్-ఫైర్ ఇంటర్వ్యూలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీతాకు తన భర్త ముఖేష్ అంబానీ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీలో ఎవరు గొప్ప అనే ప్రశ్న ఎదురైంది. ఒకరినే ఎంచుకోవాలని హాస్యాస్పదంగా అడగడంతో.. అందుకు బదులుగా చమత్కారంగా స్పందించి కాన్ఫరెన్స్‌కు హాజరైన వారి ముఖాల్లో నవ్వులు పూయించారు.

హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్ 2025లో జరిగిన రాపిడ్-ఫైర్ రౌండ్ సందర్భంగా, నీతా అంబానీ అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అందులో భారత ప్రధాని మోదీ, ఆమె భర్త ముఖేష్ అంబానీలలో మీకు ఎవరు గొప్ప అని అడగ్గా దానికామె ఇలా స్పందించారు. "ప్రధాని మోదీ దేశానికి మంచి చేసేవారైతే.. నా భర్త ముఖేష్ మా ఇంటికి మంచి చేసేవారని" అని చెప్పడంతో ప్రేక్షకుల నుంచి హర్షధ్వానాలు, నవ్వులు వెల్లువెత్తాయి. చాలా తెలివిగా బదులిచ్చారంటూ ప్రశంసలు కురిపించారు.

నీతా అంబానీ ర్యాపిడ్ ఫైర్ సంభాషణ క్లిప్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. నెటిజన్లు నీతా అంబానీ సమయస్ఫూర్తికి, తెలివితేటలకు ఫిదా అవుతున్నారు. హార్వర్డ్‌లో జరిగిన ఇండియా కాన్ఫరెన్స్‌లో నీతా అంబానీ భారత సంస్కృతి, వాణిజ్యం, విధానాలు, కళలు తదితర అంశాలపై కీలక ఉపన్యాసం చేశారు. ఇదిలా ఉంటే రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా విస్తృతంగా దాతృత్వ కార్యక్రమాలకు అమెరికాలో సముచిత గౌరవం లభించింది. మసాచుసెట్స్ గవర్నర్ మౌరా హీలీ నీతా అంబానీకి గౌరవనీయమైన గవర్నర్ సైటేషన్‌ను ప్రదానం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా మసాచుసెట్స్ ప్రభుత్వం ఈ ప్రశంసా పత్రం అందించింది.

# వామ్మో.. సీమా హైదర్ సంపాదన తెలిస్తే షాకవుతారు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆన్‌లైన్ గేమ్ పబ్‌జీలో పరిచయమైన ఉత్తర్ ప్రదేశ్ యువకుడి సచిన్ మీనా కోసం భర్త, పిల్లలను వదిలేసి పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చేసిన సీమా హైదర్ వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ జంట గురించి మీడియా, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరిగింది. అయితే, ఈ జంటకు ఇప్పటికీ పాపులారిటీ తగ్గలేదనడానికి వారి సంపాదనే ఇందుకు నిదర్శనం. సచిన్ మీనా, సీమాలు తమ జీవనోపాధికి అద్భుతమైన మార్గాన్ని ఎంచుకున్నారు. తద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని సోషల్ మీడియాలో వార్త తెగ వైరల్ అవుతోంది. ప్రియుడి కోసం పాకిస్థాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా వచ్చిన సీమా హైదర్ జీవితంలో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భారత్‌లోకి వచ్చి పబ్‌జీ ప్రియుడ్ని పెళ్లాడి.. మతం మార్చుకుంది. ప్రస్తుతం ఈ జంట ఏకంగా ఆరు యూట్యూబ్ ఛానళ్లను నడుపుతున్నారట. ఇందులో విభిన్నమైన కంటెంట్ అందిస్తూ.. వ్యూస్ రాబట్టి లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారట. తాజాగా, ఓ జాతీయ మీడియాతో సీమా మాట్లాడుతూ... యూట్యూబ్ మొదలుపెట్టిన తర్వాత తనకు తొలి సంపాదనగా రూ. 45,000 వచ్చిందని చెప్పింది. అప్పటి నుంచి క్రమంగా పెరుగుతూ ప్రస్తుతం నెలా రూ. 80 వేల నుంచి రూ. 1 లక్షకు పైగా సంపాదిస్తున్నామని చెబుతోంది. యూట్యూబ్ వ్యూస్, లైవ్ స్ట్రీమింగ్ సమయంలో డొనేషన్లు, స్పాన్సర్ చేసిన వీడియోలు, బ్రాండ్ ప్రమోషన్ సహా వివిధ మార్గాల ద్వారా ఈ మొత్తం వస్తోందని సీమా తెలిపింది. మొత్తం ఆరు యూట్యూబ్ ఛానెల్స్ మొదలుపెట్టిన సీమా, సచిన్‌లు . ఇందులో తమ జీవన విధానం, కుటుంబ జీవితం గురించి ఆసక్తికరమైన విషయాలను వీడియోలుగా చేసి పోస్ట్ చేస్తున్నారు. ఈ ఛానెళ్లకు మొత్తం 17 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉండగా.. ఒక్కో వీడియోకు సగటున 25 వేల వ్యూస్ వస్తున్నాయి. యూట్యూబ్ ద్వారా ఆదాయం ఆశాజనకంగా ఉండటంతో తన ఉద్యోగానికి సచిన్ రాజీనామా చేశాడు. పూర్తిగా యూట్యూబ్‌పైనే ఫోకస్ పెట్టి.. మరింత భిన్నమైన కంటెంట్ వీడియోలను క్రియేట్ చేసి అప్‌లోడ్ చేస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన సీమా హైదర్.. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన సచిన్ మీనాలకు ప్రముఖ ఆన్‌లైన్ గేమ్ పబ్‌జీలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ క్రమంలోనే తన భర్తను వదిలేసి.. పిల్లలను తీసుకుని నేపాల్ మీదుగా ఆమె భారత్‌కు వచ్చింది. నేపాల్‌లోనే రహస్యంగా ఈ జంట వివాహం చేసుకుంది. తమ ప్రేమకు గుర్తుగా మొదటి బిడ్డ పుట్టబోతున్నాడంటూ ఇటీవల సీమా ఒక వీడియో కూడా విడుదల చేసింది.

## ఎల్లుండే అట్టహాసంగా ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ సీఎం ఎంపికపై ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నది బీజేపీ ఇంకా ప్రకటించలేదు. అయితే, గురువారం ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు బీజేపీ యోచిస్తోందని తెలిసింది. ఈ దిశగా కొత్తగా ఎన్నికైన బీజేపీ నేతలు బుధవారం సమావేశమైన సీఎల్పీ నేతను ఎన్నుకోనున్నారట జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ అమెరికా పర్యటనలను ముగించుకుని వచ్చే వరకు ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు పార్టీ వాయిదా వేసింది. దాదాపు మూడు దశాబ్దాల తరువాత ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఆప్‌ను మట్టికరిపించి విజయం సాధించింది. ప్రస్తుతం ఢిల్లీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఆతిషి కొనసాగుతున్నారు. ఇక నరేంద్ర మోదీ భారత్‌కు తిరిగొచ్చిన అనంతరం అమిత్ షా, పార్టీ చీఫ్ జేపీ నడ్డాతో సమావేశమవుతారు. ఆ తరువాత ఢిల్లీ పార్టీ నాయకత్వంతో కూడా సమావేశమై ముఖ్యమంత్రి ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటారు. ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ ప్రమాణస్వీకార కార్యక్రమం మాత్రం భారీ స్థాయిలో ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్టీకి చెందిన సుమారు 200 మంది ప్రస్తుత, మాజీ ఎంపీలు, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల నేతలు, కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరగనుందని సమాచారం. ఇక ఢిల్లీ కొత్త ప్రభుత్వంలో సభ్యులకు సంబంధించి మొత్తం 15 మంది నేతలతో ఓ జాబితా సిద్ధమైనట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ ఎంపిక ఈ జాబితా నుంచే జరుగుతుందని జాతీయ మీడియా చెబుతోంది. ఫలితంగా ఎనిమిది మంత్రులతో ఢిల్లీ కేబినెట్ కూర్పు ఉంటుందట. ఇక ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై గెలిచిన పర్వేశ్ వర్మనే ఢిల్లీ పీఠం వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, పార్టీ ఢిల్లీ యూనిట్ నేత వీరేంద్ర సచ్‌దేవ, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బాసురీ స్వరాజ్, బ్రాహ్మణవర్గానికి చెందిన బీజేపీ నేత సతీశ్ ఉపాధ్యాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లల్లో విజయం కేతనం ఎగరవేసిన విషయం తెలిసిందే.

### అది ఆటో అనుకుంటిరా బస్సు అనుకుంటిరా సామీ..

# 19 మంది ప్రయాణిస్తే ఎట్లా?



**న్యూఢిల్లీ-నవభూమి:**సాధారణంగా మనం ఆటోలు ఎక్కాల్సి వస్తే ఏ ఇద్దరమో, ముగ్గురమో కలిసి మాత్రమే ప్రయాణిస్తాం. కాస్త పెద్ద ఆటో అయితే ఐదారుగురు. అంతకు మించి వెళ్లడమంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమే. డబ్బులకు కక్కుర్తి పడి ఒక్కోసారి డ్రైవర్ ఎక్కువ మందిని ఎక్కించాలని చూస్తే చాలా మంది గొడవ కూడా పడుతుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే వాళ్లు మాత్రం.. మాట కూడా మాట్లాడకుండా బస్సులో ఎక్కినంత మంది ఆటోలో ఎక్కి కూర్చున్నారు. ఒకరిపై ఒకరు కూర్చుంటూ.. మొత్తంగా 18 మంది నిండిపోయారు. డ్రైవర్ సహా మొత్తం 19 మంది కాగా.. చెక్ పాయింట్ వద్ద పోలీసులకు దొరికిపోయారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ పోలీసులు.. బారు సాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా రోడ్డుపై వెళ్తున్న వారందరినీ ఆపుతూ.. పత్రాలు వంటివి చెక్ చేస్తున్నారు. అయితే ఫిబ్రవరి 15వ తేదీన ఈ సోదాలు చేపడుతుండగా.. వారికి ఓ ఆటో గట్టి షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఆ ఆటోలో ఉన్న జనాలను చూసి పోలీసులకు కళ్లు తిరిగినంత పని అయింది. ఆటోలో ఎక్కువ మంది ప్రయాణిస్తున్నట్లు గుర్తించి.. వారందరినీ కిందకు దిగమన్నారు.

**ఇదేంటి సామీ.. ఏకంగా 19 మంది ఎక్కేశారు!**

ఈక్రమంలోనే ఓ పోలీసులు వారందరినీ లెక్కపెట్టడం ప్రారంభించాడు. ఇలా ఒకటీ, రెండూ, మూడు.. 18 వరకు వచ్చి లెక్క ఆగింది. ఆపై డ్రైవర్‌ను కూడా లెక్కించగా మొత్తం 19 మంది అయ్యారు. దీంతో వెంటనే డ్రైవర్‌ను పిలిచి ఇంత మందిని ఎలా ఎక్కించుకున్నావంటూ గట్టిగా ప్రశ్నించారు. ఆపై ప్రయాణికులను కూడా నిలదీశారు. ఇంత మంది వస్తే ప్రమాదం జరిగి.. ప్రాణాలు పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతూనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే ఆటోను సీజ్ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజెన్లు ఒక్కొక్కరూ ఒక్కో విధంగా కామెంట్లు చేస్తున్నారు. ఇది బస్సు అనుకుంటున్నారా.. లేక ఆటో అనే ఎక్కారా అంటూ ప్రశ్నిస్తున్నారు. మీరు నిజంగా దేవుళ్లు సామీ ఇని కొందరు, డైరెక్ట్ నరాకనికి వెళ్లేందుకు ఇంత మంది నిర్ణయించుకున్నారా అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. మీరు కూడా ఓసారి ఈ వీడియో చూసి ఏమనిపిస్తుందో కామెంట్ చేసేయండి.

## మహాకుంభ్‌కు శివసేన టీమ్‌తో షిండే



**ముంబై- నవభూమి:**మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, శివసేన నేత ఏక్‌నాథ్ షిండే ఈనెల 19న ప్రయోగ్‌రాజ వెళ్తున్నారు. మహాకుంభమేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పవిత్రస్నానం ఆచరించనున్నారు. షిండే వర్గం శివసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఆయన వెంట కుంభమేళాకు వెళుతున్నారు. హిందూ సైద్ధాంతికత విషయంలో ఉద్ధవ్ థాకరే శివసేన, షిండే వర్గం శివసేన మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్న నేపథ్యంలో షిండే పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఇటీవలనే కుటుంబ సభ్యులతో కలిసి మహాకుంభమేళాలో పాల్గొన్నారు.

నాసిక్-త్రయంబకేశ్వర్ కుంభ్ 2027ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ కావడంతో మహారాష్ట్ర ప్రభుత్వం నాసిక్-త్రయంబకేశ్వర్‌లో 2027లో కుంభమేళా నిర్వహణకు సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే కలిసి ముందస్తు సన్నాహాలకు అవసరమైన వ్యూహాలపై అత్యున్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో సలహా సంప్రదింపులు కూడా సాగిస్తున్నారు.

భవిష్యత్ కుంభమేళాలు ఎక్కడంటే..తదుపరి కుంభమేళా 2027లో నాసిక్-త్రయంబకేశ్వర్‌లో జరుగుతుంది. దాని తర్వాత సింహస్థ కుంభ్ 2028లో ఉజ్జయినిలో ఉంటుంది. 2030లో అర్ధ కుంభ్ ప్రయోగ్‌రాజ్‌లో జరుగుతుంది.



## వాణిజ్య మిత్ర ప్రేమ

ఇద్దరు గొప్ప మిత్రులు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న ఆ దృశ్యాన్ని ఎంతోకాలం తరువాత మళ్ళీ చూశాం. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారతప్రధాని నరేంద్రమోదీ చేయిచేయి కలిపారు, ఈ మారు అదనంగా థంబ్స్‌ప్‌తో స్నేహగాఢతను తెలియచేశారు. శ్వేతసౌధంలో మిమ్మల్ని మళ్ళీ చూడటం నాకు ఆనందంగా ఉంది అన్న మోదీ వ్యాఖ్యలో ట్రంప్‌కు కచ్చితంగా నిజాయితీ కనిపించి ఉంటుంది. నమస్తే ట్రంప్, హౌడీమోడీ కార్యక్రమాలను తామిద్దరూ ఒకరికోసం ఒకరు జరుపుకున్న ఘనమైన గతాన్ని మోదీ గుర్తుచేశారు కూడా. మోదీ అద్భుతంగా పనిచేస్తున్నారనీ, అందరూ అదే అంటున్నారని, నిజంగానే గొప్పనాయకుడనీ ట్రంప్ ఈమారు కూడా మనప్రధాని మనసు ఉప్పొంగేట్టు చేశారు. నిత్యం దేశం గురించి ఆలోచించడమనే అద్భుతమైన నాయకత్వం లక్షణం ట్రంప్‌లో ఉన్నదనీ, తాను కూడా అదే స్ఫూర్తితో వ్యవహరిస్తానని మోదీ గుర్తుచేశారు. పొగడ్తంటేనే ఓ వల, మాయ అని కొందరు మేధావులకు ఏవగింపు ఉంటుంది కానీ, దేశాధినేతల ఈ కీర్తిగానాల మధ్యనే అమ్మకాలు, వ్యాపార లావాదేవీలు జరుగుతాయి.

మేం కలసికట్టుగా ఎవరినైనా జయిస్తాం, ఒకరినొకరు జయించాలని మాత్రం అనుకోవడం లేదని ట్రంప్ చక్కని మాటన్నారు. కలసి జయించాలని ఆయన కోరుకుంటున్నది చైనాని. తన ప్రబలశత్రువుతో పోరాటంలో మిత్రదేశం మరింత కలసిరావాలని కోరుకుంటున్నప్పుడు ఇతరత్రా విషయాల్లో భారత్ పట్ల కాస్తంత ఆదరణపూర్వకంగా అమెరికా అధ్యక్షుడు వ్యవహరించివుంటే ఎంతో బాగుండేది. యుద్ధంలోనే ప్రేమ, వాణిజ్యంలో కలహమేనని ట్రంప్ తేల్చేశారు. ఒకరినొకరు జయించుకోబోమని ఇచ్చిన హామీ వ్యాపారవాణిజ్యాలకు, టారిఫ్ యుద్ధాలకు వర్తించబోదని మోదీతో భేటీకి కాస్తంత ముందే రుజువుచేశారు. ప్రతి సుంకాలని ఓ మర్యాదమాట వాడుతున్నప్పటికీ ప్రతీకార సుంకాలతో మిగతాదేశాలతో మననూ కలగలపి మోదేశారు. ఈ నిర్ణయం ఆఖరునిముషంలో మనపై మరింత ఒత్తిడిపెంచి, దారికితేవడానికి ఉద్దేశించింది కానప్పుడు, ఆ భేటీ ఏదో ముగిసేవరకూ ఆగితే మరింత గౌరవంగా ఉండేది. భారతప్రధానితో భేటీలో ట్రంప్ ఓ నాలుగు మర్యాదమాటల తరువాత పూర్తిగా బిజినెస్‌లో పడ్డారు. సుంకాల విషయంలో ఆయనకు ఉన్న ఆగ్రహాన్ని కాస్తంత చల్లార్చేందుకు మోదీ అమెరికా యాత్రకు ముందే విశేషమైన ప్రయత్నం జరిగింది. హార్లీ?డేవిడ్సన్ బైకులూ, ఎలాన్ మస్క్ కార్లూ ఖరీదు తగ్గేట్టు చేసినా భారత్ సుంకాలమీద ట్రంప్ మోదీ సమక్షంలోనే గట్టిగా మాట్లాడారు, హెచ్చరికలు చేశారు. రెండుదేశాల మధ్య వాణిజ్యంలో అమెరికాకు వంద బిలియన్ డాలర్ల లోటు ఉన్నదని అంటున్న ట్రంప్ ఈ విషయంలో అమెరికన్లకు న్యాయం జరిగేలా చేస్తానని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోగా ఆచరణలోకి వస్తుందంటున్న వాణిజ్య ఒప్పందంలో ఎవరిది పైచేయి అవుతుందో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. మగా, మిగా, మెగా అంటూ భారతప్రధాని చేసిన సూత్రీకరణ ఇరుదేశాల సంబంధాలకు మంచి ఉత్తేజాన్నిస్తుంది. ట్రంప్‌తో వ్యవహారం అంత సులభం కాదనీ, ప్రపంచదేశాల నాయకులు సైతం బోల్తాపడుతున్న తరుణంలో మోదీ నెగ్గుకొచ్చారని అమెరికన్ మీడియా ప్రశంసలు కురిపిస్తోంది. రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో హెచ్చిన భాగస్వామ్యం దశాబ్దాల బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దశాబ్దకాలంలో అమెరికాతో సాన్నిహిత్యం ఆలింగనాలస్థాయికి చేరి, చైనాతో శత్రుత్వం మరింత పెరిగిన తరువాత ఆత్యాధునిక యుద్ధవిమానాల అవసరం కూడా హెచ్చింది. ఎఫ్35 యుద్ధ విమానాల కొనుగోలు మన అమ్ములపొదిని బలోపేతం చేస్తుంది. ఈ ప్రతిపాదన ఏ దశలో ఉన్నదో తెలియదుకానీ, భారతదేశం అందుకు సిద్ధంగా ఉన్నదన్నట్టుగా ట్రంప్ వ్యాఖ్యానించడం విశేషం. అక్రమవలసదారులను వెనక్కుతెచ్చుకోవడం, సుంకాల విషయంలో రాజీపడటం, యుద్ధవిమానాలతో సహా అతిఖరీదైన ఆయుధసామగ్రిని కొనుగోలు చేయడం, డ్రిల్ బేబీ డ్రిల్ అంటూ చమురు తోడిపోస్తున్న అమెరికానుంచి భారీగా ఇంధనాన్ని కొనుగోలుచేయడానికి సిద్ధపడటం ఇత్యాదివి కచ్చితంగా ట్రంప్‌ను సంతృప్తిపరుస్తాయి. ఈ ఇచ్చిపుచ్చుకోవడాల్లో అంతిమ లబ్ధి ఎవరిదన్నది అటుంచితే, నాకంటే నరేంద్రమోదీయే బహుచక్కగా బేరమాడగలరు అని ట్రంప్ ప్రశంస ఒక అతితెలివైన వ్యాపారిని గుర్తుచేస్తోంది.

# ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస



**ఫిబ్రవరి 18 రామకృష్ణ పరమహంస జయంతి**

మనదేశంలో భోగాలు అనుభవించిన రాజులే కాదు, ఎంతో జ్ఞానం కలిగి, తన బోధనలతో ఆధ్యాత్మిక ప్రపంచంలో మన దేశాన్ని ఉన్నత శిఖరాలలో నిలిపిన యోగులు కూడా ఉన్నారు. అలాంటి వారిలో రామకృష్ణ పరమహంస ఒకరు.


**ఆధ్యాత్మిక గురువు:**

రామకృష్ణ పరమహంస గొప్ప సాధువు. ఆధ్యాత్మిక గురువు ఆలోచనాపరుడు. అన్ని మతాల ఐక్యతను నొక్కి చెప్పారు. చిన్నప్పటి నుంచి భగవంతుడిని చూడొచ్చని నమ్మేవారు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన ఒక ఆధ్యాత్మిక వేత్త. ఈయన బోధనలు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం, భక్తి ఉద్యమం" పై ప్రభావం చూపాయి. ఆది శంకరాచార్యులు వలే రామకృష్ణ పరమహంస 19 వ శతాబ్దములో హిందూ మతములో పేరుకు పోయిన అధిక సంప్రదాయములు, మూఢ నమ్మకాలను కొంతవరకూ తొలగించడానికి ప్రయత్నించారు.

పరమ హంస ప్రాచీనతకు, ఆధునికతకు మధ్య నిజమైన అనుసంధానకర్త. సాధారణ ఆధునిక జీవన విధానాన్ని అనుసరిస్తూనే కూడా ప్రాచీన ఆదర్శాలు, అనుభవాలను ఎలా సాకారం చేసుకోవచ్చో ఆయన చూపించారు. సత్యసంధత, కామం, దురాశలను త్యజించడంపై ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ఆధునిక కాలంలో నైతిక జీవితానికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఆయన మతపరమైన జీవితాన్ని అనైతిక ఆచారాలు, బాహ్య ఆడంబరాలు, అద్భుతాలు మొదలైన వాటి నుండి శుద్ధి చేశారు.

**జననం - జీవనం:**

రామకృష్ణ 1836 ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని కామర్పుకూర్ గ్రామంలో ఖుదీరామ్



చటోపాధ్యాయ, చంద్రమణి దేవి దంపతులకు జన్మించారు. ఇతని చిన్ననాటి పేరు గదాధర్. పాఠశాల స్థాయిలో రామాయణ,మహాభారతంతో ఇతర మతపరమైన పుస్తకాలను భక్తితో చదివేవారు. రామకృష్ణ తండ్రి 1843లో మరణించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కుటుంబం మొత్తాన్ని పోషించడం కష్టంగా మారింది. ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. చిన్నారి గదాధర్ ధైర్యం తగ్గలేదు.

దక్షిణేశ్వర్ కాళీ ఆలయానికి ప్రధాన పూజారిగా ఉన్న అన్నయ్య రామ్ కుమార్ 1856 లో మరణం తరువాత లోకపు అశాశ్వతాన్ని చూసి అతని మనస్సులో నిర్లిప్తత ఏర్పడింది. కాళీ ఆలయంలో పూజారిగా నియమించబడ్డారు. లోపల్నుంచి ఇష్టం లేకపోయినా శ్రీరామకృష్ణుల గుడికి పూజలు చేయడం మొదలుపెట్టారు. దక్షిణేశ్వర్ లోని పంచవటి వద్ద దేవుడిని చూడాలనే ఆత్రుతతో ధ్యానం ప్రారంభించారు. తోతాపురి మహరాజ్ నుండి అద్వైత వేదాంత జ్ఞానాన్ని పొంది జీవన్ముక్త స్థితిని పొందారు.

ఆయనకు శ్రీరామకృష్ణ పరమహంస అని నామకరణం చేశారు. కాలక్రమేణా అతని కఠినమైన ఆధ్యాత్మిక అభ్యాసాలు, విజయాల వార్తలు వేగంగా వ్యాపించాయి. దక్షిణేశ్వర్లోని ఆలయ ఉద్యానవనం త్వరలోనే భక్తులకు, సన్యాసులకు ఇష్టమైన స్వర్గంగా మారింది. పండిట్ నారాయణ్ శాస్త్రి, పండిట్ పద్మలోచన్ తారాకల్కర్, వైష్ణవచరణ్, గౌరీకాంత తారకభూషణ్ వంటి గొప్ప పండితులు, ప్రసిద్ధ వైష్ణవ, తాంత్రిక అభ్యాసకులు ఆయన నుంచి ఆధ్యాత్మిక ప్రేరణ పొందారు. బెంగాల్ లో ఆలోచనలకు నాయకత్వం వహిస్తున్న అప్పటి ప్రసిద్ధ ఆలోచనాపరులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. వీరిలో కేశవ్ చంద్ర సేన్, విజయకృష్ణ గోస్వామి, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ పేర్లను తీసుకోవచ్చు. కాలక్రమేణా అతని కఠినమైన ఆధ్యాత్మిక అభ్యాసాలు, విజయాల వార్తలు వేగంగా వ్యాపించాయి. దక్షిణేశ్వర్లోని ఆలయ ఉద్యానవనం త్వరలోనే భక్తులకు సన్యాసులకు ఇష్టమైన స్వర్గంగా మారింది. పండిట్ నారాయణ్ శాస్త్రి, పండిట్ పద్మలోచన్ తారాకల్కర్, వైష్ణవచరణ్, గౌరీకాంత తారకభూషణ్ వంటి గొప్ప పండితులు, ప్రసిద్ధ వైష్ణవ, అభ్యాసకులు ఆయన నుంచి ఆధ్యాత్మిక ప్రేరణ పొందారు.

**రామకృష్ణ మిషన్:**

రామకృష్ణులు తన ప్రత్యక్ష శిష్యులకు సన్యాసము ఇవ్వడము ద్వారా రామకృష్ణ మిషన్ను స్వయముగా ప్రారంభించారు. స్వామీ వివేకానంద రామకృష్ణుని సందేశాలను పాశ్చాత్య దేశాలకు వ్యాపింప చేశారు. అతనితో కొంతమంది మతపరమైన విషయాలలో ఏకీభవించనప్పటికీ చాలా గౌరవిస్తూ ఉండేవారు. భారతీయ నాగరికతపై బ్రిటిష్ వారి ఆక్రమణను ఎదిరించే శక్తిని అతనిలో గమనించేవారు. "20వ శతాబ్దపు గొప్ప నాయకులు వారి జీవనశైలి ఏదైనా కాని, కవి రవీంద్రనాథ్ టాగూర్, తత్వవేత్త అరబిందో ఘోష్, బ్రిటిష్ వారి ఆక్రమణను కూకటి వేళ్ళతో సహా పెకిలించిన మహాత్మా గాంధీ, భారతీయుల హృదయాన్ని కదిలించినందుకు రామకృష్ణునికి, భారతీయ ఆత్మను జాగృతం చేసినందుకు వివేకానందునకు ఘనతను ఆపాదించారు" అని అమోరీ దీ రెన్కోర్ అన్నారు.

**బోధనలు:**

రామకృష్ణుల వారు ప్రకృతి పరిశీలన, రోజువారీ జీవితంలోని సాధారణ విషయాల నుండి తీసుకోబడిన ఉపమానాలు, రూపకాలను ఉపయోగించి సరళమైన భాషలో మాట్లాడటానికి ఎంచుకున్నారు. ఆయన సంభాషణలు మనోహరంగా ఉండి ఎంతోమందిని ఆకర్షించాయి. " భగవంతుని దర్శించడం అందరికీ సాధ్యమే. గృహస్తులు ప్రపంచాన్ని వదిలి చేయనక్కర లేదు కాని వారు శ్రద్ధగా ప్రార్థించాలి. శాశ్వతమైన వస్తువులకు క్షణికమైన వస్తువులకు తేడా గమనించే వివేకం కావాలి. బంధాలను తగ్గించుకోవాలి. దేవుడు శ్రద్ధగా చేసే ప్రార్థనలను వింటాడు." "ఆధ్యాత్మిక జీవిత రహస్యం అని జ్ఞానం ఐకమత్యానికి, అజ్ఞానం కలహాలకి దారి తీస్తాయని తెలిపారు. కామం, అసూయ దేవుని దర్శనానికి రెండు ముఖ్య శత్రువులని ప్రవచించారు. "మానవ జీవిత లక్ష్యం పరమ సత్యాన్ని గ్రహించడమే. అదే మనిషికి అత్యున్నత సంతృప్తిని, శాశ్వత శాంతిని ఇవ్వగలదు. ఇదే అన్ని మతాల సారాంశం"

**పరమహంస బోధించారు.మరణం:**

1885 ప్రారంభంలో గొంతు వ్యాధితో బాధపడ్డారు. అది క్రమంగా గొంతు క్యాన్సర్‌గా మారింది. రామకృష్ణ పరమహంస తన జీవితపు చివరి రోజుల్లో అపస్మారక స్థితిలో జీవించడం ప్రారంభించారు. పరిస్థితి క్రమంగా దిగజారింది. అతను 1886 ఆగస్టు 16 కోసిపోర్ గార్డెన్ హౌస్‌లో మరణించారు.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

## 'లీగల్ సపోర్ట్ సెల్' నిబంధనలు పునః పరిశీలించాలి



రాష్ట్రంలో భూ చట్టాలలో సవరణలకు సంబంధించిన డ్రాఫ్ట్ అమెండ్‌మెంట్స్ రూపకల్పనకు, ఫిర్యాదులు పరిష్కరించి మెరుగైన ప్రమాణాలు సూచించడానికి, కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డిఐఎల్‌ఆర్‌ఎంపి ద్వారా భూ రికార్డుల కంప్యూటరీకరణను అధ్యయనం చేయడానికి, అలాగే సిసిఎల్‌ఏ ఆదేశాల మేరకు ఇతర పనులు చేయడానికి ఒక లీగల్ సపోర్ట్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 29న జీవో 8 జారీ చేసింది. ముగ్గురు సభ్యులతో పనిచేసే ఈ బృందంలో చీఫ్ అడ్వైజర్‌కు లా డిగ్రీతో పాటు భూ చట్టాల మీద, సమస్యలపైన సుమారు 20 సంవత్సరాల అనుభవం ఉండాలి. దేశ, విదేశాల్లోని భూ సంబంధాల విషయమై అవగాహన కలిగివుండాలి. అలాగే సలహాదారులకు కూడా లా డిగ్రీతో పాటు భూసంబంధ విషయాలు, సమస్యలపై 10 సంవత్సరాల అనుభవం ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 18 రాష్ట్రాల భూ చట్టాలను అధ్యయనం చేసి, ఇటీవల 'భూభారతి' చట్టాన్ని రూపకల్పన చేసిన న్యాయనిపుణుడిని దృష్టిలో ఉంచుకొని ప్రధాన సలహాదారుకు ఈ నిబంధనలను రూపొందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఆ న్యాయ నిపుణుడికి చట్టాల పట్ల అవగాహన ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం మాత్రం అనుమానాస్పదమే. గతంలో రాష్ట్ర రెవెన్యూ విభాగంలో క్షేత్రస్థాయిలో పనిచేసి, అన్ని భూ చట్టాల పట్ల అపార అవగాహన, అనుభవం ఉండి, పదవీ విరమణ పొందిన అనేక మంది అధికారులకు లా డిగ్రీ లేకపోవడంతో వారు సలహాదారు పదవులకు ఎంపికయ్యే అవకాశం లేదు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన ధరణి అధ్యయన కమిటీలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అపార అనుభవం గల రిటైర్డ్ ఐఎఎస్ అధికారిని, రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను మెంబర్లుగా తీసుకున్నప్పటికీ వారు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోలేదన్న వార్తలు వస్తున్నాయి. కేవలం ఒక న్యాయనిపుణుడైన వ్యక్తి 'భూభారతి' చట్టాన్ని రూపొందించడం, ప్రభుత్వ పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించడం అనేక సందేహాలకు తావిస్తోంది.

రాష్ట్రంలో అనేక భూ చట్టాలు, వాటి నిబంధనలను అనుభవం గల రెవెన్యూ అధికారులు, న్యాయ విభాగం సలహాలతో గతంలో రూపొందించారు. ఆర్ఓఆర్ చట్టం-1971, దానికి అనుబంధంగా 1989లో రూపొందించిన నియమ నిబంధనలు, వివరమైన పలు క్లాసిఫికేషన్‌లను జారీ చేసిన ఐఎఎస్ అధికారి ఆనందరావును ఇప్పటికీ రెవెన్యూ ఉద్యోగి ప్రశంసిస్తూనే ఉంటారు. కాబట్టి జీవో నెం.8లో లా డిగ్రీ ఉండాలన్న నిబంధనతో పాటు, ఇతర నిబంధనలను మరోసారి పరిశీలించి, అపార అనుభవం ఉన్న అధికారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారిని న్యాయ సలహాదారులుగా నియమిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేతుంది. అంతేకాని కొంతమంది వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని నియమ నిబంధనలను రూపొందించడం సరికాదు. దానివల్ల భూ రికార్డులు, భూ చట్టాలు మరింత అధ్వానానికి గురి అవుతాయి. దాంతో భూ సమస్యలకు సరి అయిన పరిష్కారం లభించక, భూ యజమానులు అనేక ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉంది.

## వైవాహిక అత్యాచారాన్ని తిరస్కరించిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు

### దేశాన్ని సంఘీ మనువాద ఫాసిస్టు శక్తులు పాలిస్తున్నాయి



10 ఏళ్లకు పైగా దేశాన్ని సంఘీ మనువాద ఫాసిస్టు శక్తులు పాలిస్తున్నాయి. ఈ వ్యక్తులు చాలా మితవాదులు చాలా మహిళా వ్యతిరేకులు. అత్యంత దళిత/అణచివేతకు గురి అవుతున్న వారికి, గిరిజన మరియు పేద శ్రామిక వర్గానికి వ్యతిరేకులు. అందుకే వారి స్ఫూర్తి తో, ప్రోత్సాహంతో న్యాయవ్యవస్థ కూడా శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ వంటివి కూడా పూర్తి ఫాసిస్టు/నియంతృత్వ ధోరణిని అవలంబిస్తున్నాయి. గతంలో గుజరాత్, అలహాబాద్ హైకోర్టుల తీర్పులు మనుస్మృతి ఆధారంగా పూర్తిగా మహిళలకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చాయి. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఇటీవలి నిర్ణయం కూడా క్రూరమైన మనువాదుల నుండి నుండి ప్రేరణ పొందింది. వైవాహిక అత్యాచార అభియోగాన్ని కూడా తిరస్కరించలేదు. అయితే బాధితురాలు అసహజ సెక్స్‌లో మరణించింది మరియు ఆమె (బాధితురాలు) అనుమతి లేకుండా భర్త ఆమె మలద్వారంలోకి చేతిని చొప్పించాడు. దీని కారణంగా ఆమె మరణించింది మరియు ఆమె మరణానికి ముందు తన స్టేట్‌మెంట్ ఇచ్చింది.

భారత రాజ్యాంగంలో పేర్కొన్న లింగ సమానత్వం, మహిళా సాధికారత విలువలను న్యాయమూర్తులు కూడా తిరస్కరిస్తున్నారు. నేడు దేశంలో మహిళల పరిస్థితి చీకటి దశలో ఉంది.మహిళల మనస్సు శరీరాన్ని తమ ఆస్తిగా భావించే అస్పష్టమైన, అత్యంత తిరోగమన పితృస్వామ్య మనువాద/బ్రాహ్మణవాద ఆలోచనలను అనుసరించే ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని భారతదేశ పాలకుల ప్రకారమే న్యాయవ్యవస్థ ఇప్పుడు పూర్తిగా కట్టుబడి ఉందని అఖిలభారత విప్లవ మహిళా సంస్థ( ఏఐఆర్ డబ్ల్యు ఓ) నొక్కి చెపుతున్నది.

అఖిలభారత విప్లవ మహిళా సంస్థ(ఏఐఆర్‌డబ్ల్యుఓ), భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు న్యాయవ్యవస్థ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేస్తోంది.అలాగే ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం రూపొందించిన భారతీయ శిక్షాస్మృతి నుండి వైవాహిక అత్యాచార మినహాయింపును తొలగించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే ఇది మహిళా వ్యతిరేకం.

**ఎం సెల్వి,జనరల్ సెక్రటరీ , అఖిల భారత విప్లవ మహిళ సంస్థ (ఏఐఆర్‌డబ్ల్యుఓ)**

## గరుడ పురాణం ప్రకారం మరణానికి ముందు కనిపించే రహస్య ద్వారం ఏంటి..?

భక్తి



గరుడ పురాణం ప్రకారం.. వ్యక్తి మరణించిన తర్వాత 13 రోజుల పాటు గరుడ పురాణం చదవడం ద్వారా ఆత్మకు శాంతి కలుగుతుందని నమ్ముతారు. గరుడ పురాణం పఠించడానికి శుభ్రమైన దుస్తులు ధరించడం, ఏకాగ్రతతో ఉండటం వంటి నియమాలు పాటించాలి. దీనివల్ల భయాలను తొలగించుకొని జీవిత సత్యాన్ని గ్రహించవచ్చు. అంతేకాకుండా మరణానికి ముందు వ్యక్తికి కనిపించే కొన్ని సూచనల గురించి కూడా ఇందులో వివరించబడింది. ఈ సూచనల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**పితృ దేవతల దర్శనం**

గరుడ పురాణంలో మరణం సమీపంలో ఉన్న వ్యక్తికి అతని పితృ దేవతలు కనిపిస్తారని చెప్పబడింది. పితృ దేవతలను చూడటం మరణం దగ్గరలో ఉందనడానికి ఒక సంకేతంగా పరిగణించబడుతుంది. ఇది పూర్వీకులతో అనుసంధానాన్ని సూచిస్తుంది.

**నీడ కనిపించకపోవడం**

వ్యక్తి మరణించే ముందు కొన్ని అశుభ సంకేతాలు కనిపిస్తాయని గరుడ పురాణం చెబుతుంది. వాటిలో ముఖ్యమైనది నీడ కనిపించకపోవడం. నూనె, నెయ్యి, నీరు లేదా అద్దంలో తమ నీడను చూడలేకపోవడం మరణానికి సూచనగా భావిస్తారు.

రహస్యమైన ద్వారం

మరణానికి కొన్ని క్షణాల ముందు వ్యక్తికి ఒక రహస్యమైన ద్వారం కనిపిస్తుందట. గరుడ పురాణం ప్రకారం ఆ ద్వారం నుండి ప్రకాశవంతమైన తెల్లటి కాంతి కిరణాలు వస్తాయి. ఇది మరణానికి చేరువలో ఉన్నట్లు సూచిస్తుంది.

**యమదూతల దర్శనం**

గరుడ పురాణం ప్రకారం మరణానికి కొంత సమయం ముందు వ్యక్తి యమదూతలను చూస్తాడు. యమదూతలను చూడటం అంటే మరణం ఆసన్నమైందని అర్థం.

**గరుడ పురాణం ఎప్పుడు పఠిస్తారు..?**

ఎవరైనా మరణించిన తర్వాత గరుడ పురాణాన్ని పఠిస్తారు. మరణించిన వ్యక్తి ఆత్మ 13 రోజుల పాటు ఇంట్లోనే ఉంటుందని నమ్ముతారు. అందుకే గరుడ పురాణం పఠించడం వల్ల ఆత్మకు శాంతి కలుగుతుంది.

గరుడ పురాణ పఠన నియమాలు

గరుడ పురాణాన్ని భక్తితో, నిజమైన మనస్సుతో చదవాలి.

గరుడ పురాణాన్ని ఇంట్లో ఉంచకూడదు. ప్రత్యేక స్థానంలో ఉంచాలి.

గరుడ పురాణాన్ని పఠించేటప్పుడు శుభ్రమైన దుస్తులు ధరించాలి.

గరుడ పురాణాన్ని పఠించేటప్పుడు ఎవరి గురించి చెడుగా ఆలోచించకూడదు.

పఠనం చేసేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలి.

ఈ నియమాలను పాటించడం వల్ల గరుడ పురాణం ఫలాన్ని పొందవచ్చు. గరుడ పురాణం మరణం గురించి మనకున్న భయాలను తొలగించి జీవితపు సత్యాన్ని తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

## పరీక్షల సమయంలో



పరీక్షల సమయంలో పిల్లలు సహజంగానే ఒత్తిడి, ఆందోళనకు గురవుతూ ఉంటారు. వీటినుంచి విశ్రాంతి లభించాలంటే రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు చెబుతున్నారు. పరీక్షలంటే భయపడకుండా పిల్లలు హాయిగా పడుకోవడానికి పాటించాల్సిన చిట్కాల గురించి తెలుసుకుందాం!

పరీక్షలు దగ్గరకు రాగానే పిల్లలు రాత్రిపూట పడుకునే సమయాన్ని నిర్దేశించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా దానికి కట్టుబడి ఉండేలా చూసుకోవాలి. మరుసటి రోజు ఉదయమే నిద్రలేపాలి. లేదంటే రాత్రికి త్వరగా పడుకోరు.పడుకునే సమయానికి రెండు గంటల ముందే భోజనం పూర్తి చేయించాలి. గంట తరవాత గోరువెచ్చని పాలు, అరటిపండు, వాల్‌నట్ లాంటివి ఇస్తే పిల్లలు వెంటనే నిద్రపోతారు.

టీ, కాఫీలను పిల్లలకు అలవాటు చేయవద్దు. వీటిలో ఉండే కెఫిన్ వల్ల సరిగా నిద్ర పట్టదు.

పడుకునే ముందు మొబైల్ లేదా టీవీని చూడనివ్వకూడదు. గదిలో వెలుతురు లేకుండా నిశ్శబ్దంగా ఉండేలా చూడాలి.పరీక్షల గురించి అతిగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండడాన్ని పిల్లలకు అలవాటు చేయాలి.

సాయంత్రం పూట కొద్దిసేపు ధ్యానం, శ్వాస వ్యాయామాలు చేయిస్తే పిల్లలు వెంటనే నిద్రపోతారు.

బడిలో చెప్పిన పాఠాలను ఎప్పటికప్పుడు చదువుకుంటూ హోమ్ వర్క్‌లు పూర్తిచేసేలా పిల్లలను ప్రోత్సహించాలి. దీనివల్ల పరీక్షలంటే ఆందోళన తగ్గి ప్రశాంతంగా పడుకుంటారు.తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు, తాజా పళ్లు, కూరగాయలతో పాటు పోషకాహారాన్ని పిల్లలకు తినిపించాలి.

# ఈ బామ్మ క్రీడా ముత్యం



ఐదు పదులు దాటిన వయసులో పరుగు మొదలుపెట్టారు. అరవైల్లో పోటీల బరిలోకి దిగారు. ఇప్పుడు తొంభై ఏళ్ల వయసులోనూ అదే ఉత్సాహంతో... సరికొత్త 'ట్రాక్' రికార్డులు నెలకొల్పుతున్నారు. కేరళలో ఇటీవల జరిగిన 'జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్'లో మూడు పతకాలు మెడలో వేసుకున్నారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో 'పరుగుల బామ్మ'గా పేరుపొందిన... ముత్యం లక్ష్మితో మాటామంతి.

"మూడు దశాబ్దాలు దాటిపోయాయి... నేను పోటీల్లోకి దిగి. అప్పుడు నాకు యాభై ఎనిమిదేళ్లు. పరుగు మొదలుపెట్టినప్పుడు... ఇంటి పట్టునే కూర్చొని మనవళ్లతో ఆడుకొనే వయసులో ఆటలేంటని అన్నవారూ ఉన్నారు. అందుకు నేను చిన్నబుచ్చుకోలేదు. అది వారి అభిప్రాయం. నేనేంటో, నా సామర్థ్యం ఏంటో నాకు తెలిసినప్పుడు... ఎవరో ఏదో అన్నారని బాధ పడుతూ కూర్చోవడంలో అర్థంలేదు. అందుకే నాకు నచ్చిన దారిలో నేను అడుగులు వేశాను. ఇవాళ మాస్టర్స్ అథ్లెట్‌గా, 'పరుగుల బామ్మ'గా మీ అందరి మన్ననలు పొందుతున్నాను. అనకాపల్లి జిల్లా చోడవరం మాది. ఏడో తరగతి వరకే చదువుకున్నాను. మావారు శ్రీనివాసరావు సర్పంచ్‌గా పని చేసేవారు. మాకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల. పెద్ద కొడుకు పదవీ విరమణ పొందాడు.

**రిటైర్మెంట్ వయసులో...**

పిల్లలంతా పెద్దవారైపోయారు. పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇంట్లో ఖాళీగా ఉండడం ఎందుకని రిటైర్మెంట్ వయసులో నడక మొదలుపెట్టాను. తరువాత చిన్న చిన్న పరుగు, నడక పందేల్లో పాల్గొనేదాన్ని. ఆరు పదులు దగ్గరపడుతున్న వయసులో ఏదో సాధించాలని నేను పడుతున్న తపన చూసి స్థానికులు నన్ను ప్రోత్సహించారు. వారందరి ప్రోద్బలంతో 1993లో తొలిసారి జిల్లా స్థాయి పరుగు పోటీలకు వెళ్లాను. అందులో పతకాలు గెలిచాను. అది నాలో ఎనలేని ఉత్సాహం నింపింది. ఇక అక్కడి నుంచి వెనుదిరిగి చూడలేదు. క్రమంగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పోటీపడుతూ వచ్చాను. పతకాలు గెలవడం ఒక ఆనవాయితీగా మారిపోయింది.

**గాయంతో బ్రేక్ పడినా...**

ఐదేళ్ల కిందటి వరకు నేను పరుగు పోటీల్లో పాల్గొనేదాన్ని. అయితే ఒకరోజు ఇంట్లో జారి పడ్డాను. కాలు విరిగింది. ఇక క్రీడలు వద్దని కొందరు సలహా ఇచ్చారు. కానీ నేను పరుగు పోటీలను పక్కన పెట్టి... జావెలిన్ త్రో, డిస్క్ త్రో, షార్ట్‌పుట్ ఎంచుకున్నాను. సాధన మొదలుపెట్టాను. నైపుణ్యం సాధించాను. నాపై నాకు నమ్మకం కుదిరడంతో, బరిలోకి దిగాను. దానికి ముందు 2010లో కౌలాలంపూర్‌లో జరిగిన 'ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్'లో స్వర్ణ, రజత పతకాలు గెలుచుకున్నాను.

**నడకే నన్ను నడిపిస్తోంది...**

ఇటీవల కేరళలో కేరళలో ముగిసిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో మూడు విభాగాలు... షాట్‌పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రోల్లో పాల్గొన్నాను. అందులో రెండు స్వర్ణ పతకాలు, ఒక




రజతం నెగ్గాను. జాతీయ స్థాయిలో నేను సాధించిన పతకాలు ఎన్నో ఉన్నాయి. ఏ పోటీకి వెళ్లినా పతకం లేకుండా తిరిగి వచ్చిన సందర్భాలు అరుదు. తొమ్మిది పదుల వయసులో కూడా ఇంత ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండటానికి కారణం... నడక. నా జీవితంలో నడక ఒక భాగమైపోయింది. స్థానికంగా ఎక్కడికైనా సరే... నడిచే వెళతాను. తప్పనిసరి అయితే తప్ప వాహనాలు ఎక్కను.


**ఇంటి వంట...**

వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతుంటాయి. అందుకే క్రమబద్ధమైన ఆహార నియమాలను నా జీవనశైలిలో చేర్చుకున్నాను. ప్రత్యేకమైన ఆహారం ఏమీ ఉండదు కానీ... ఉదయం అల్పాహారం తీసుకోను. మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం... అంతే. రాత్రి ఏమీ తినను. ఉదయం, సాయంత్రం... రెండుసార్లు కాఫీ తాగుతాను. ఏదైనా ఇంటి వంటే. బయటవి అస్సలు ముట్టుకోను. ఇతర ప్రాంతాలకు వెళ్లినా అక్కడ వంట చేసుకొంటాను. ఇది మా అమ్మ నుంచి వచ్చిన అలవాటు. ఇంట్లో వండిన ఆహారం తినడంవల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. నా ఈ ప్రయాణంలో ఎన్నో కష్టాలు. అడుగడుగునా సవాళ్లు. ఆటపై ఇష్టంతోనే వీటన్నిటినీ అధిగమించి, రాణించగలుగుతున్నాను. సాధించాలన్న తపన ఉండాలే కానీ... వయసు అడ్డంకి కాదని చెప్పడానికి నేనే ఒక ఉదాహరణ."

**ప్రోత్సాహం అవసరం...**

మాది సాధారణ మధ్యతరగతి కుటుంబం. గతంలో చోడవరం తహసీల్దారుగా పని చేసిన శైలజ నాకు ఇంటి స్థలం మంజూరు చేశారు. అందులో చిన్న ఇల్లు కట్టుకొని నివసిస్తున్నాను. పిల్లలు అందరూ విశాఖపట్టణంలో ఉంటున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నాలుగు వేల వృద్ధాప్యపు పింఛను మినహా నాకు వేరే ఆధారం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో క్రీడాకారుల పింఛన్ కింద ఏడాదికి ఆరు వేలు వచ్చేది. విభజన తరువాత అదీ ఆపేశారు. దాతల సహకారంతో ఈవెంట్లకు వెళుతున్నాను. ఈ వయసులో కూడా పోటీల్లో పాల్గొంటున్నానంటే క్రీడలపై నాకున్న మక్కువ. ఇంకా ఏదో సాధించాలన్న తపన. ప్రభుత్వం నుంచి సహకారం ప్రోత్సాహం లభిస్తే, నాలాంటి మరెందరో క్రీడాకారులు ముందుకు వస్తారు.

# లేటుగా నిద్రపోతున్నారా అయితే మీకు ఈ సమస్యలు తప్పవు..



ఆహ్లాదకరమైన జీవన శైలి, సమతుల్యమైన ఆహారం శరీర ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో కంటి నిండా నిద్ర కూడా మన ఆరోగ్యానికి అంతే ముఖ్యం. నిద్ర లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. మీ వయసుకు అనుగుణంగా మీరు ఎన్ని గంటలు నిద్రపోవాలి అన్న విషయం మీకు తెలుసా? అవునండి మీ వయసును పట్టి మీరు నిద్రనిరంతరం పనిచేసే మన శరీరానికి అవసరమైన విశ్రాంతిని ఇచ్చే ప్రక్రియ నిద్ర. మనం నిద్రపోయే ఈ సమయంలో మన శరీరంలోని వివిధ అవయవాలు తమ శక్తిని పునర్నిర్మించుకుంటాయి. అందుకే నిద్ర మన ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. రాత్రిపూట సమయానికి నిద్రపోకుండా ఫోన్లో చూస్తూ మేలుకోవడం ఇప్పుడు బాగా అలవాటైపోయింది. అయితే క్రమంగా ఈ అలవాటు మీకు పలు రకాల అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది అంటున్నారు నిపుణులు. తగినంత నిద్ర లేకపోతే టైప్ 2 డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతేకాదు నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి ఊబకాయం కూడా వస్తుంది. ఎక్కువసేపు నిద్రపోకుండా ఫోన్ చూస్తూ గడిపేవారు క్రమంగా డిప్రెషన్ లోకి వెళ్తారు అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్స్ నేపథ్యంలో అర్ధరాత్రి వరకు మేలుకోవడం ఉదయం ఆలస్యంగా నిద్ర లేవడం ట్రెండ్ గా మారుతుంది. అయితే దీనివల్ల మీకు తెలియకుండా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. నిద్రలేమి వల్ల అలసట, చికాకు, మానసిక ఒత్తిడి, ఏకాగ్రత లోపించడం సర్వసాధారణం. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు తగినంత నిద్ర అవసరం. నిద్రలేమి కారణంగా పిల్లలలో పెరుగుదలకు ఆటంకం కలుగుతుంది. మీరు ఎంత సేపు నిద్రపోవాలి.. వయసును పట్టి నిద్రపోయే విధానం ఉంటుంది. పసిపిల్లలు ఎక్కువ సేపు నిద్రపోతారు.. అయితే క్రమంగా పెరిగే కొద్దీ నిద్రను పొందే సామర్థ్యం వయసుతో పాటు తగ్గుతూ వస్తుంది. అప్పుడే పుట్టిన బిడ్డ రోజుకు 11 నుంచి 14 గంటల వరకు నిద్రపోవడం అవసరం. 3 నుంచి 5 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలు కనీసం 10 గంటలు పడుకోవాలి. స్కూల్ కి వెళ్లే పిల్లలు రోజుకి కనీసం 8 గంటలు కచ్చితంగా పడుకోవాలి. ఇక 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు రోజు 7 నుంచి 9 గంటల పాటు నిద్రించేలా చూసుకోవాలి. 60 సంవత్సరాలు పైబడిన వారు కనీసం 6 గంటలైనా రోజుకు నిద్రపోవాలి. ప్రతిరోజు 9 నుంచి 10 మధ్యలో నిద్రపోవడం తెల్లవారుజామున నిద్రలేయడం మీ దినచర్యలో భాగంగా చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# పెరుగుతో ఫేషియల్


ముఖం అందంగా కనిపించాలని మహిళలు ఫేషియల్ చేయించుకుంటూ ఉంటారు. ప్రతిసారీ పార్లర్‌కి వెళ్లకుండా ఇంట్లో వుండే పెరుగుతో స్వయంగా ఫేషియల్ చేసుకుని ముఖాన్ని కాంతివంతంగా మార్చుకోవచ్చు. ఆ వివరాలు తెలుసుకుందాం!

ముందుగా ముఖాన్ని సున్నిపిండితో శుభ్రం చేసుకోవాలి.

ఒక గిన్నెలో రెండు గంటెల పుల్లని పెరుగును తీసుకుని చెంచాతో బాగా కలిపి చిక్కని మిశ్రమంలా చేయాలి. దీనిని వేళ్లతో కొద్దిగా తీసుకుంటూ ముఖమంతా పట్టించి అయిదు నిమిషాలు సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తూ ఉంటే చర్మానికి తగినంత తేమ అంది ముఖం మెరుపు సంతరించుకుంటుంది.

పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్... నుదుటిపై ముడుతలు, గీతలు రాకుండా కాపాడుతుంది. అంతేకాదు బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి ముఖానికి సహజ కాంతిని అందిస్తుంది.

ఒక గిన్నెలో రెండు గంటెల పెరుగు, ఒక చెంచా కాఫీ పొడి, రెండు చెంచాల పంచదార వేసి కలపాలి. పెరుగులో పంచదార కరగడానికి ముందే ఈ మిశ్రమాన్ని వేళ్లతో





ముఖమంతా పట్టించాలి. నుదురు, చెంపలు, ముక్కు భాగాల్లో కింది నుంచి పైకి వేళ్లతో సున్నితంగా రుద్దాలి. ఈ మిశ్రమం చక్కని స్క్రబ్‌లా పనిచేసి చర్మ రంధ్రాలను శుభ్రం చేస్తుంది. చర్మం మీద పేరుకున్న మృతకణాలన్నీ తొలగిపోతాయి. తరచూ ఇలా చేస్తూ ఉంటే ముఖం మీద బ్లాక్ హెడ్స్, మొటిమలు రావు. ఎండ వల్ల కలిగే నలుపుదనం కూడా తగ్గిపోతుంది.

చిన్న గిన్నెలో ఒక గంటె పెరుగు, ఒక గంటె టమాటా గుజ్జు వేసి బాగా కలపాలి. మెత్తని బ్రష్ సహాయంతో ముఖంపై కింది నుంచి పైకి దిశలో ఈ మిశ్రమాన్ని పట్టించాలి. కళ్ల మీద గుండ్రంగా తరిగిన టమాటా ముక్కలు పెట్టుకోవాలి. కళ్లు మూసుకుని అరగంట విశ్రాంతి తీసుకోవాలి. తరవాత చల్లని నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తూ ఉంటే ముఖం మీద చర్మం బిగుతుగా మారి నున్నగా ఆరోగ్యంగా కనిపిస్తుంది.

# ఇంటికి అందాన్నిచ్చే సోఫాలు

ఇంటిని ఆకర్షణీయంగా మార్చడంలో సోఫా సెట్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. కూర్చోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా ఉంటూ విలాసవంతంగా కనిపించే సోఫాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అత్యధికంగా ఆదరణ పొందుతున్న సోఫా సెట్లు ఇవే...

**కర్వ్ సోఫా**

ఇది అర్ధ చంద్రాకారంలో ఉంటుంది. వంపు ఎదురుగా అద్దంతో ఉన్న టీపాయ్‌ని అమరిస్తే చాలా గ్రాండ్‌గా కనిపిస్తుంది. విశాలమైన డ్రాయింగ్ రూమ్‌లో ఈ సోఫా సెట్ వేస్తే క్లాసీ లుక్ వస్తుంది.

**ఎల్ సోఫా**

ఎల్ ఆకారపు సోఫా... హాల్ అందాన్ని పెంచుతుంది. మ్యాచింగ్ కుషన్‌లను పెడితే గ్రాండ్ లుక్ వస్తుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇలా అందరూ కూర్చుని కబుర్లు చెప్పుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.

**బెడ్ సోఫా**

దీనికి అన్ని వర్గాల్లో అధిక డిమాండ్ ఉంది. సోఫాలా ఉపయోగించుకుంటూనే బెడ్ మాదిరి మార్చవచ్చు. సింగిల్ బెడ్‌రూమ్ ఉన్న ఇళ్లకు ఇది అనుకూలంగా ఉంటుంది. హాల్, డ్రాయింగ్ రూమ్, లివింగ్ రూమ్, స్టడీ రూమ్‌లలో వేసుకోవచ్చు. లేత రంగులో ఉన్న సోఫా కవర్ వేస్తే ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

**సర్క్యులర్ సోఫా**

విశాలమైన హాల్‌లో ఈ సోఫాసెట్ చక్కగా అమరుతుంది. సోఫా చివరల్లో వృత్తాకారపు అమరికలు ఉంటాయి. ఫ్లోరింగ్‌కు మ్యాచ్ అయ్యే కలర్ ఎంచుకుంటే హాల్ లేదా డ్రాయింగ్ రూమ్‌కి స్టయిలిష్ లుక్ వస్తుంది.

**రాయల్ సోఫా**

ఇది పెద్ద సైజు సింహాసనంలా కనిపిస్తుంది. అందమైన నగిషీ వర్క్‌తో పొడవైన మెత్తని కుషన్లతో పేరుకు తగ్గట్టు రాజసం ఉట్టిపడుతూ ఉంటుంది. ఈ సోఫాసెట్‌ని వేస్తే హాల్ మొత్తం రాయల్ లుక్‌తో మెరిసిపోతుంది.

**అడ్జస్టబుల్ సోఫా**

దీనిని పలు విధాలుగా మార్చుకునే వీలుంటుంది. ఒకవైపు దివాన్ కాట్‌లా, మరోవైపు ఎల్ సోఫా లేదా సర్క్యులర్ సోఫాలా వేసుకోవచ్చు. విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా ఉంటుంది. అవసరాన్ని బట్టి సోఫాను సర్దుబాటు చేసుకునే వీలుంది.





**వాల్ సోఫా**

విశాలమైన డ్రాయింగ్ రూమ్ లేదా హాల్‌లో మూడు గోడల వెంబడి ఈ సోఫా సెట్‌ను అమర్చుకోవచ్చు. ఫ్లోర్ మీద పరచిన కార్పెట్‌కి మ్యాచ్ అయ్యేలా కుషన్స్, కర్టెన్స్ అమరిస్తే రిచ్ లుక్ వస్తుంది. లోనికి ప్రవేశిస్తూనే అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది.

## బేర్ పట్టు నుంచి కాస్త బ్రేక్.. స్వల్ప లాభాలు ఆర్జించిన స్టాక్ మార్కెట్లు..

**ముంబై- నవభూమి:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు వాణిజ్య యుద్ధాలకు కారణమవుతానే భయంతో ప్రపంచ మార్కెట్లు వరుస నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వరుసగా ఎనిమిది రోజులు భారీ నష్టాలతో నేల చూపులు చేసిన దేశీయ సూచీలు సోమవారం కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. సోమవారం ఉదయం కూడా స్టాక్ మార్కెట్లు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. అయితే చివర్లో నష్టాల నుంచి బయటపడి లాభాలతో రోజును ముగించాయి. ముఖ్యంగా భారీ నష్టాలను చవిచూస్తున్న మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ కాస్త కోలుకున్నాయి.




గత శుక్రవారం ముగింపు (75, 939)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 300 పాయింట్లు నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 294 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరకు 57 పాయింట్ల స్వల్ప లాభంతో 75, 996 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 750 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 30 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 959 వద్ద స్థిరపడింది.




## ఫాస్టాగ్ యూజర్లకు అలర్ట్.. ఇవి పాటించకుంటే ఫైన్..




**ముంబై- నవభూమి:**దేశంలో ఫాస్టాగ్ వినియోగదారులకు కీలక అలర్ట్ వచ్చేసింది. ఈరోజు (ఫిబ్రవరి 17, 2025) నుంచి కొత్త రూల్స్ అమల్లోకి వచ్చాయి. వీటి గురించి తెలుసుకోకుంటే మీరు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అయితే ఆ నిబంధనలు ఏంటనే విషయాలను ఇక్కడ చూద్దాం. కొత్త రూల్స్ ప్రకారం టోల్ చెల్లింపుల్లో వ్యవధిని తగ్గించడంతోపాటు వాహనాల రవాణా, భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా పలు నియమాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించింది. ఈ క్రమంలో సమర్థవంతంగా ఉపయోగించడం, సమయానుకూలంగా టోల్ చెల్లింపులు చేసే అవకాశం ఉంది.ఈ కొత్త రూల్స్ ప్రకారం మినిమం రూ. 100 బ్యాలెన్స్ కంటే తక్కువ ఉన్న వినియోగదారులు చెల్లింపు చేయడంలో ఆలస్యం లేదా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నవారు అదనపు జరిమానా చెల్లించాల్సి వస్తుంది. ఈ మార్పులు టోల్ ప్లాజాలలో వాహనాల క్యూలను తగ్గించేందుకు, ప్రయాణాన్ని సౌకర్యవంతంగా చేసేందుకు రూపొందించబడ్డాయి. కాబట్టి మినిమం బ్యాలెన్స్ మెయింటెన్ చేయాలి. దీంతోపాటు వాహనదారుడు టోల్ గేట్ ప్రాంతానికి వచ్చి FASTag 60 నిమిషాలకంటే ఎక్కువ సమయం ఉంటే, టోల్ దాటిన 10 నిమిషాల తర్వాత ఆ లావాదేవీ తిరస్కరించబడుతుంది. అంటే టోల్ చెల్లింపు జరగదని "ఎర్రర్ కోడ్ 176" చూపిస్తుంది. దీంతో టోల్ ప్లాజాలో ఆ చెల్లింపు జరగదు. మీరు చార్జ్ చేసినప్పటికీ, ట్యాగ్ స్కాన్ చేసిన 10 నిమిషాలలోపు ఖాతాను రీఛార్జ్ చేస్తే, మీరు జరిమానాను తిరిగి పొందుతారు. అయితే టోల్ రీడర్ గుండా వాహనం వెళ్ళిన 15 నిమిషాల తర్వాత, చెల్లింపు ప్రాసెస్ చేయబడితే, వినియోగదారులు అదనపు ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.తక్కువ బ్యాలెన్స్, బ్లాక్ లిస్ట్ వంటి కారణాలతో చెల్లింపు జరగకపోతే, మీకు టోల్ ప్లాజాలో మీ స్థితిని సరిదిద్దుకోవడానికి 70 నిమిషాల సమయం లభిస్తుంది.బ్లాక్‌లిస్ట్ లేదా తక్కువ బ్యాలెన్స్ ఉన్న 15 రోజుల వ్యవధి పూర్తైన తర్వాత మాత్రమే ఛార్జ్‌బ్యాక్ చేసుకోవాలి. 15 రోజుల ముందు చేసిన ఛార్జ్‌బ్యాక్ అభ్యర్థనలు తిరస్కరించబడతాయి. ఎర్రర్ కోడ్ 5290 అని వస్తుంది.బ్లాక్‌లిస్ట్ ఉన్న వినియోగదారులు బూత్‌కు చేరుకున్న తర్వాత వసూలు చేసిన టోల్‌ను రెట్టింపు చేస్తారు. అయితే, బ్లాక్‌లిస్టింగ్ గురించి తెలిసిన వినియోగదారులు 10 నిమిషాల్లోపు రీఛార్జ్ పొందితే, డబ్బును తిరిగి పొందవచ్చు.ఈ కొత్త మార్పుల నేపథ్యంలో వినియోగదారులు ఎప్పటికప్పుడూ తమ ఖాతాను నిరంతరం తనిఖీ చేసుకోవాలి. టోల్ ప్లాజా వద్ద తక్కువ బ్యాలెన్స్, బ్లాక్‌లిస్ట్ పరిస్థితులు ఏర్పడకుండా చూసుకోవాలి. నిబంధనలను అర్థం చేసుకోవడం ద్వారా మీరు అదనపు జరిమానాలు, ఇతర ఛార్జీలు నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.సందేహాస్పద టోల్‌ను చేరుకున్న తర్వాత బ్లాక్‌లిస్ట్ చేయబడితే వినియోగదారుల టోల్ చెల్లింపు ప్రాసెస్ చేయబడదు. అదనంగా, స్కానింగ్ సమయానికి కనీసం 10 నిమిషాల ముందు FASTag బ్లాక్‌లిస్ట్ చేయబడితే చెల్లింపు తిరస్కరించబడుతుంది.

## ఆపిల్‌ను అధిగమించిన రిలయన్స్.. ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానం..

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలోని ప్రముఖ వ్యాపార కంపెనీలలో రిలయన్స్ అదానీ, టీసీఎస్, మహీంద్రా వంటి పలు సంస్థల పేర్లు అనేక సందర్భాల్లో వింటుంటాం. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం ఈసారి అరుదైన ఘనతను దక్కించుకుంది. ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్ 2024లో చరిత్ర సృష్టించింది. ఈ సూచికలో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన ఆపిల్‌ను వెనక్కి నెట్టి, రిలయన్స్ రెండో స్థానం దక్కించుకుంది.

ఒక భారతీయ కంపెనీ టాప్-3లో చోటు సంపాదించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ర్యాంకింగ్‌లో రిలయన్స్ తన స్థానం 13 నుంచి ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆపిల్, నైక్, వాల్ట్ డిస్నీ, నెట్‌ఫ్లిక్స్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ వంటి కీలక సంస్థలను వెనక్కి నెట్టి ముందుకెళ్లింది.

ఏడాదిలోనే..ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రగతి అద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఒక సంవత్సరంలోనే ఈ కంపెనీ ర్యాంకింగ్‌లో 11 స్థానాలు ఎగబాకింది. 2023లో ఈ సంస్థ 13వ స్థానంలో ఉండగా, 2024లో ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్లను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరింది. కంపెనీ ప్రగతికి ప్రధాన కారణం పలు ఉత్పత్తులు సేల్స్ పెరగడంతోపాటు స్టాక్ మార్కెట్లో వాటి పనితీరు కూడా వృద్ధి చెందడమేనని తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్‌లో మరో ప్రధాన మార్పు ఏమిటంటే అమెరికా ఆధిపత్యం తగ్గిపోవడం. 2014లో టాప్ 10 బ్రాండ్లలో ఎక్కువభాగం అమెరికాకు చెందినవే ఉన్నాయి. కానీ 2024 నాటికి టాప్ 10లో 4 మాత్రమే అమెరికా కంపెనీలు ఉన్నాయి.

మొదటి స్థానంలో..2014లో టాప్ 10 బ్రాండ్లలో ఎక్కువభాగం అమెరికాకు చెందినవే ఉన్నాయి. కానీ 2024 నాటికి టాప్ 10లో నాలుగు మాత్రమే అమెరికా కంపెనీలు ఉన్నాయి. మరో ఐదు కంపెనీలు ఆసియా-పసిఫిక్ మధ్యప్రాచ్య దేశాల నుంచి వచ్చాయి. ఇది బ్రాండ్ అభివృద్ధి సూచిక ప్రకారం ఏ విధంగా %ఆసియా%, మధ్యప్రాచ్య దేశాలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయో సూచిస్తుంది.ఈ ర్యాంకింగ్‌లో శాంసంగ్ సంస్థ మొదటి స్థానం సంపాదించింది. 2023లో ఇది ఐదో స్థానంలో ఉండగా, ఈసారి నంబర్ వన్ స్థానంలో నిలిచింది. శాంసంగ్ విజయానికి వారి కొత్త ఆవిష్కరణలు, మార్కెట్‌లో డిమాండ్ పెరగడం వంటివి కారణాలుగా తెలుస్తోంది. 2023లో ఆపిల్ నంబర్ వన్ స్థానంలో ఉండగా, ఈసారి అది మూడో స్థానానికి చేరుకుంది.

ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్ అంటే ఏంటి?..ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్ అనేది టాప్ 100 కంపెనీలకు ర్యాంక్ ఇస్తుంది. ఈ ర్యాంకింగ్‌లో నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను సమగ్రంగా పరిశీలించి బ్రాండ్‌లకు ర్యాంకింగ్ నిర్ణయిస్తారు. సాంప్రదాయ ర్యాంకింగ్‌లు సాధారణంగా ఆర్థిక పనితీరును మాత్రమే పరిగణలోకి తీసుకుంటాయి. కానీ ఫ్యూచర్‌బ్రాండ్ ఇండెక్స్ ఈ బ్రాండ్‌లకు మార్కెట్లో ఉన్న ప్రభావం, వినియోగదారుల విశ్వాసం, బ్రాండ్ అభివృద్ధి క్రమాన్ని బట్టి అంచనా వేస్తాయి. ఈ ర్యాంకింగ్ విషయంలో కొన్ని బ్రాండ్లు తమ ఆధిపత్యాన్ని కూడా కోల్పోయాయి. ఉదాహరణకి బోయింగ్, వోక్స్‌వ్యాగన్ వంటి కంపెనీలు ఈ ర్యాంకింగ్స్ నుంచి పూర్తిగా తొలగించబడ్డాయి. 2014లో బోయింగ్ 12వ స్థానంలో ఉండగా, వోక్స్‌వాగన్ 17వ స్థానంలో నిలిచింది. బ్రాండ్ అవగాహనలో వచ్చిన మార్పుల కారణంగా ప్రస్తుతం ఇవి ర్యాంకింగ్‌లో లేకుండా పోయాయి.

# డివైజ్ టోకెనైజేషన్‌తో కార్డ్ లావాదేవీలు సురక్షితం


**న్యూఢిల్లీ-నవభూమి:**క్రెడిట్, డెబిట్ కార్డ్ లావాదేవీలను మరింత సుర క్షితంగా చేసే లక్ష్యంతో డివైజ్ టోకెనైజేషన్ సొల్యూషన్‌ను ప్రారంభించినట్లు ఫోన్‌పే ఈరోజు ప్రకటించింది. ఈ సౌకర్యంతో యూజర్లు ఫోన్‌పే యాప్‌లో తమ కార్డ్‌లను టోకెనైజ్ చేసుకోవచ్చు, అలాగే ఫోన్‌పేలో బిల్లు పేమెంట్లు, రీఛార్జ్‌లు, ప్రయాణ టికెట్ల బుకింగ్, ఇన్సూరెన్స్ కొనుగోళ్లు, పిన్‌కోడ్‌లో పేమెంట్లు చేయడం వంటి అన్ని వినియోగ సౌకర్యాలతో పాటు ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే సర్వీస్‌లు అనుసంధానించిన ఆన్‌లైన్ మర్చంట్ల వద్ద కూడా కార్డ్ టోకెన్‌లను సజావుగా ఉపయోగించుకోగలరు. వినియోగదారులకు, వారి కార్డ్‌లను టోకెనైజ్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వారు ఇకపై తమ కార్డ్ వివరాలను మర్చంట్ ప్లాట్‌ఫామ్‌లలో సేవ్ చేయాల్సిన అవసరం లేదు లేదా ప్రతి లావాదేవీకి ఎంటర్ చేయాల్సిన పని ఉండదు, దీని వల్ల విజయవంతమైన పేమెంట్ల రేటు అధికమవుతుంది, అలాగే చెక్‌అవుట్ వద్ద ఆగిపోయే పేమెంట్లు కూడా తగ్గుతాయి. టోకెనైజ్ చేసిన కార్డ్‌లను పరికరాలకు సురక్షితంగా లింక్ చేయడం వల్ల, దొంగతనానికి గురైన లేదా లీక్ అయిన కార్డ్ వివరాలతో మోసపూరితంగా పేమెంట్లు చేసే ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గుతాయి, దీని వల్ల వినియోగదారులకు అదనపు భద్రత లభిస్తుంది, అలాగే ఆన్‌లైన్ పేమెంట్లపై వినియోగదారుల నమ్మకమూ పెరుగుతుంది. దీని వాడకం మొదలుపెట్టడం కోసం, వినియోగదారులు తమ వీసా క్రెడిట్, డెబిట్ కార్డ్‌లను టోకెనైజ్ చేయవచ్చు. మర్చంట్లకు భద్రతకు మించిన ప్రయోజనం కలుగుతుంది - అంటే నిరంతరం విస్తరిస్తున్న టోకెనైజ్ చేసిన కార్డ్‌ల నెట్‌వర్క్‌ను ఉపయోగించడం వల్ల లావాదేవీలు వేగవంతమవుతాయి, అలాగే అధిక కన్వర్షన్లు నమోదవుతాయి. ఎక్కువ మంది వినియోగదారులు ఈ సజావుగా జరిగే పేమెంట్ పద్ధతిని అవలంబించడం వల్ల కలిగే అధిక సక్సెస్ రేట్లు, మెరుగైన కస్టమర్ నిలుపుదల, ఇంకా వృద్ధికి సహకరించే ఇబ్బంది లేని చెక్‌అవుట్ అనుభవం నుండి బిజినెస్‌లకు సహజంగానే ప్రయోజనం కలుగుతుంది. ప్రముఖ పేమెంట్ గేట్‌వేగా పేరొందిన ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే, తన మర్చంట్లు అందరికీ ఈ సొల్యూషన్‌ను అందించే మొట్టమొదటి సంస్థగా నిలుస్తున్నందుకు గర్విస్తోంది.ఈ ఆవిష్కరణ గురించి ఫోన్‌పే సహ వ్యవస్థాపకుడు %ఐ జూ% రాహుల్ చారి మాట్లాడుతూ, "డిజిటల్ పేమెంట్లను మరింత సురక్షితంగా, ఆటంకాలు లేకుండా సజావుగా పూర్తయ్యేలా చేయడంలో ఈ ప్రయోగం ఒక ముందడుగు కానుంది. మరిన్ని కార్డ్ పేమెంట్ నెట్‌వర్క్‌లతో అనుసంధానించడంతో పాటు అన్ని ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే మర్చంట్లకు డివైజ్ టోకెనైజ్ చేసిన కార్డ్‌లకు యాక్సెస్ ఇవ్వడం ద్వారా ఈ ఆఫర్‌ను విస్తరించాలని మేము ప్లాన్ చేస్తున్నాము. కస్టమర్ నమ్మకాన్ని, అలాగే సౌలభ్యాన్ని పెంచే వినూత్న సొల్యూషన్ల రూపకల్పనపై ఫోన్‌పేలో పనిచేసే మేమంతా ఎల్లప్పుడూ దృష్టి సారిస్తున్నాము. డిజిటల్ పేమెంట్లు అభివృద్ధి చెందుతున్న కొద్దీ, బిజినెస్‌లు, వినియోగదారులు ఇద్దరికీ లావాదేవీలను సురక్షితంగా, వేగంగా, ఇబ్బందులు లేకుండా అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.

**ఫోన్‌పే గ్రూప్ గురించి పరిచయం:**

ఫోన్‌పే గ్రూప్ భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ. దీని ఫ్లాగ్‌షిప్ ప్రోడక్ట్ అయిన ఫోన్‌పే డిజిటల్ పేమెంట్స్ యాప్‌ను ఆగస్ట్ 2016లో ఆవిష్కరించింది. అప్పటి నుండి ఫోన్‌పే యాప్ భారతదేశపు అతిపెద్ద వినియోగదారు పేమెంట్ల యాప్ అయింది. జనవరి, 2025 నాటికి, 59 కోట్లకు పైగా రిజిస్టర్ చేసుకున్న యూజర్లు, అలాగే ఈ యాప్‌ను ఉపయోగించి డిజిటల్ పేమెంట్‌లను స్వీకరిస్తున్న 4 కోట్లకు పైగా మర్చంట్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఫోన్‌పే ప్రతి రోజూ 31 కోట్లకు పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తూ, వార్షిక మొత్తం పేమెంట్ విలువ ( INR% 145 లక్షల కోట్లకుపైగా కలిగి ఉంది.

డిజిటల్ పేమెంట్లలో ఫోన్‌పే అగ్రగామిగా నిలిచిన నేపథ్యంలో, ఫోన్‌పే గ్రూప్ ఫైనాన్షియల్ సర్వీసులు (ఇన్సూరెన్స్, లెండింగ్, వెల్త్), అలాగే కొత్త యూజర్ టెక్ బిజినెస్ హైపర్‌లోకల్ ఈ-కామర్స్, ఇంకా Indus యాప్‌స్టోర్ - భారతదేశపు మొట్టమొదటి లోకలైజ్ చేసిన యాప్‌స్టోర్)లను విస్తరించింది. ఫోన్‌పే గ్రూప్ అనేది భారతదేశం కేంద్రంగా పనిచేసే టెక్నాలజీ సంస్థ, ఇది ప్రతి భారతీయుడికి నగదు ప్రవాహాన్ని, సర్వీసుల యాక్సెస్‌ను అన్‌లాక్ చేసి వారి పురోగతిని వేగవంతం చేయడానికి, అలానే వారికి సమాన అవకాశాలను అందించాలనే కంపెనీ లక్ష్యంతో అనుసంధానమైన బిజినెస్‌ల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది

## 5 ఏళ్లలో మీ డబ్బు రెట్టింపు.. రూ. లక్ష పెట్టుబడికి రూ.3.48 లక్షల రాబడి!



**న్యూఢిల్లీ-నవభూమి:**గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి పెరుగుతోంది. ఈ పొదుపు అలవాటు ముఖ్యంగా యువతలో విస్తృతంగా వ్యాపించింది. ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి మధ్య వయస్కులైన పురుషులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అధ్యయనాలు కూడా సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ఉత్తమ రాబడిని ఇచ్చిన SBI మ్యూచువల్ ఫండ్లను పరిశీలిద్దాం.

**మ్యూచువల్ ఫండ్స్:**గత ఐదు సంవత్సరాలలో ఉత్తమ రాబడిని ఇచ్చిన SBI మ్యూచువల్ ఫండ్ పథకాలు ఉన్నాయి.

మరోవైపు, హెల్త్‌కేర్ అవకాశాల నిధి ఎక్స్‌పోజర్‌ను కలిగి ఉంది. ఎస్‌బీఐ టెక్నాలజీ ఆపర్చునిటీస్ ఫండ్ 26 పాయింట్లు 27% రాబడి ఇస్తుంది. ఎస్‌బీఐ మాగ్నమ్ మిడ్‌క్యాప్ ఫండ్ 23.64% వడ్డీని అందిస్తుంది. ఎస్‌బీఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కూడా 23.51% వడ్డీని అందిస్తుంది. ఎస్‌బిఐ స్మాల్ క్యాప్ ఫండ్ కూడా 23.38% వడ్డీ రేటును ఇచ్చింది. SBI PSU ఫండ్స్ పెట్టుబడులకు సంవత్సరానికి 23.33% వడ్డీ రేటును అందించాయి.

**మ్యూచువల్ ఫండ్ రిటర్న్:**

ఎస్‌బీఐ కాంట్రా ఫండ్ గత ఐదు సంవత్సరాలలో 28.35 శాతం వడ్డీ రేటును ఇచ్చింది. ఈ ప్రాజెక్టులో మొత్తం రూ. లక్ష పెట్టుబడి రూ. 3.48 లక్షలకు పెరిగింది.

ఎస్‌బీఐ హెల్త్‌కేర్ అపర్చునిటి ఫండ్ గత ఐదు సంవత్సరాలుగా వడ్డీని చెల్లిస్తోంది. ఈ ప్రాజెక్టులో రూ. లక్ష పెట్టుబడి రూ. 3.26 లక్షలకు పెరిగింది.

ఎస్‌బీఐ టెక్నాలజీ ఆపర్చునిటీ ఫండ్ రకం కోసం మొత్తం రూ.1 లక్ష పెట్టుబడి ఐదు సంవత్సరాలలో రూ.3.21 లక్షలకు పెరిగింది. దీని రాబడి వడ్డీ రేటు 26.27 శాతం.

ఎస్‌బీఐ మాగ్నమ్ మిడ్‌క్యాప్ ఫండ్ గత ఐదు సంవత్సరాలలో 23.63 శాతం వడ్డీ రేటును ఇచ్చింది. ఇందులో మొత్తం రూ. లక్ష పెట్టుబడి రూ. 2.89 లక్షలకు పెరిగింది.

ఎస్‌బీఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ గత ఐదు సంవత్సరాలలో 23.51 శాతం వడ్డీ రేటును ఇచ్చింది. దీనిలో చేసిన లక్ష రూపాయల పెట్టుబడి రెండు పాయింట్లు 87 లక్షలకు పెరిగింది.

గత ఐదు సంవత్సరాలలో ఎస్‌బీఐ స్మాల్ క్యాప్ సగటున 23.38% వడ్డీ రేటును అందించింది. దీనిలో లక్ష రూపాయల పెట్టుబడి 2.86 లక్షలకు పెరిగింది.

డిస్క్లైమర్: మ్యూచువల్ ఫండ్ పథకాలు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నియమించిన పెట్టుబడి నిపుణులను సలహా తీసుకోవడం మంచిది.

## మహిళలకు శుభవార్త.. బంగారం ధర ఎంత తగ్గిందంటే..



**ముంబై- నవభూమి:**బిజినెస్ డెస్క్: బంగారం ధరలు వరసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న పసిడి ధర నేడు (17-02-2025) స్వల్పంగా తగ్గింది. నిన్న 10 గ్రాములకు రూ.100 తగ్గిన గోల్డ్ ధర నేడు రూ.10లు తగ్గింది. అయినా తులం బంగారం ధర రూ.86 వేల మార్క్ దాటడంతో పసిడి ప్రియులు బెంబేలెత్తిపోతున్నారు. అవసరం ఉంటే తప్ప బంగారం షాపుల వైపు కన్నెత్తి చూడడం లేదు. కొనాల్సి వచ్చినా ఆలోచించి మరీ అడుగులు వేస్తున్నారు. కాగా, దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 తగ్గి రూ.79,040కు చేరింది. అలాగే 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.10 తగ్గి రూ.86,210 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.10 తగ్గి రూ.78,890గా ఉంది. మరోవైపు 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.10 తగ్గి రూ.86,060 వద్ద కొనసాగుతోంది.

వెండి ధరలు ఇలా..ఇక వెండి విషయానికి వస్తే.. ఆదివారం నాటి ధరలతో పోలిస్తే కిలోకు రూ.100లు తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి నిన్న రూ.1,00,500 ఉండగా.. నేడు రూ.100 తగ్గి రూ.1,00,400కు చేరింది. అలాగే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కేజీ వెండి నిన్న రూ.1,08,000 ఉండగా.. నేడు రూ.100 తగ్గి రూ.1,07,900కు చేరుకుంది.

ప్రధాన నగరాల్లో బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.78,890, రూ.86,060
చెన్నై- రూ.78,890, రూ.86,060
బెంగళూరు- రూ.78,890, రూ.86,060
ముంబై- రూ.78,890, రూ.86,060
హైదరాబాద్- రూ.78,890, రూ.86,060
విజయవాడ- రూ.78,890, రూ.86,060
ఢిల్లీ- రూ.79,040, రూ.86,210
భువనేశ్వర్- రూ.78,890, రూ.86,060

## బంగారం కొనాలనుకుంటున్నారా.. చిన్న దుకాణంలో మంచిదా.. పెద్ద షోరూమ్‌లో బెటరా..?




**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రస్తుతం మాఘ మాసం ప్రారంభమైంది. వివాహాది శుభకార్యాలు, పండగలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఈ నెలలో ప్రతి ఒక్కరికీ శుభ సందర్భాలకు, శుభ కార్యక్రమాలకు, పెళ్లిపేరంటాలకు వెళ్లేందుకు బంగారు ఆభరణాల కోసం చూస్తుంటారు.. ఇలా నగలు కొనేందుకు చాలా మంది కస్టమర్లు పెద్ద పెద్ద దుకాణాలకు వెళ్తుంటారు. దేశంలో కార్పొరేట్ బంగారు షాపింగ్ మాల్స్ నుండి అనేక చిన్న చిన్న బంగారు దుకాణాలు వేలల్లో వేలిశాయి..కానీ, చాలా మంది కార్పొరేట్ షాపింగ్ మాల్స్‌కు వెళ్తుంటారు. కానీ, మీరు ఎప్పుడైనా ఆలోచించారా..కార్పొరేట్ షాపింగ్ మాల్‌లో బంగారం కొనడం మంచిదా లేక చిన్న దుకాణాల్లో బంగారం కొనడం మంచిదా అనే దానిపై మీకు అనేక సందేహాలు ఉండే ఉంటాయి. ఇలాంటి సందేహాలు తలెత్తినప్పుడు, వినియోగదారులు ఖచ్చితంగా బంగారం కొనుగోలు విషయాల గురించి తెలుసుకోవాలి. దాని గురించి తెలుసుకున్న తర్వాతే బంగారు ఆభరణాలను కొనుగోలు చేయాలి. ఎందుకంటే.. డబ్బులు ఎవరీ ఊరికే రావని అంటారు కాదా..!బంగారం, వెండి ఆభరణాలు, నగలు సాధారణంగా వివాహాలు, ఇతర శుభ సందర్భాలలో ఎక్కువగా కొంటుంటారు. దేశంలో లెక్కలేనన్ని బంగారు దుకాణాలు ఉన్నాయి. కానీ చాలా మంది వినియోగదారులకు బంగారం ఎక్కడ కొనాలనే సందేహం ఉంటుంది. అలాంటప్పుడు.. బంగారం ముందు గుర్తుంచుకోవలసిన రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.

- అలాగే, మనం బంగారం కొనుగోలు చేసేటప్పుడు, దాని రేటు ఎంత, దానితో సంబంధం ఉన్న తరుగుదల, వేతనాలు ఎలా వసూలు చేస్తారు. ఇతర %GST% పన్నులు ఎలా విధించబడతాయో మనం వివరంగా తెలుసుకోవాలి. వారికి నచ్చిన నగల డిజైన్‌ను ఇతర దుకాణాల్లో అమ్మితే మార్జిన్ ఎంత తగ్గుతుందో కూడా వారు తెలుసుకోవాలి.

- బంగారు ఆభరణాలు కొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండటం అవసరం. అలాగే, 916 పాటు, 750 కూడా ఉంటుంది. మీరు దీన్ని బాగా తెలుసుకోవాలి.

బంగారు దుకాణ యజమాని మనకు ఏ రకమైన బంగారాన్ని అమ్ముతున్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ఇంకా ముఖ్యంగా, మీరు కొన్న బంగారు నగలను తిరిగి అమ్మితే ఎంత ధర లభిస్తుందో తెలుసుకున్న తర్వాతే వాటిని కొనాలి. ఇలాంటి విషయాలన్నీ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

## పిల్లల ఇన్‌స్టా అకౌంట్స్..ఇకపై పేరెంట్స్ కంట్రోల్ చేయవచ్చు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇన్‌స్టాగ్రామ్ భారతదేశంలో టీన్ అకౌంట్స్ ఫీచర్ ప్రవేశపెట్టింది. దీని సాయంతో తల్లిదం డ్రులు ఇక నుంచి తమ పిల్లల ఖాతాలపై ఒక కన్నేసి ఉంచవచ్చు. మొత్తంగా తమ పిల్లలు ఇన్‌స్టా అకౌంట్లో ఏం చేస్తున్నారనేది నిరంతరం పర్యవేక్షించవచ్చు. వారి నియంత్రణలో ఉంచే ఈ ఫీచర్ యాక్టివేషన్ కోసం ఇలా చేయండి..

నడవడం మొదలుపెట్టీపెట్టగానే అరచేతిలో ఫోన్ ఉండాల్సిందే అంటున్నారు నేటి తరం పిల్లలు. స్కూల్‌కు వెళ్లే పిల్లల నుంచి ప్రతి ఒక్కరికీ ఇన్‌స్టా అకౌంట్ ఉండటం అనేది ప్రస్తుతం కాలంలో సర్వసాధారణ విషయం. ఇంట్లో ఉన్నంతసేపు ఫోన్ చేతిలో పట్టుకుని రీల్స్ స్క్రోల్ చేయడం లేదా క్రియేట్ చేయడం ఇప్పటి పిల్లల అలవాటు. పెద్దలు వారి పనిలో వారుంటే చడీ చప్పుడూ లేకుండా ఒకే చోట కూర్చుని గంటల తరబడి అలా సోషల్ మీడియా మేనియాలో కొట్టుకుపోతుంటారు. ఎలాంటి కంటెంట్ వీక్షిస్తున్నారు? ఎవరితో కమ్యునికేట్ అవుతున్నారు? అనేది అందరు తల్లిదండ్రులకి తెలుసుకోవడం సాధ్యంకాదు. ఇది దృష్టిలో ఉంచుకుని పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఇన్‌స్టాగ్రామ్ భారతదేశంలో టీన్ అకౌంట్‌లను ప్రారంభించింది. మరి, ఈ ఫీచర్ ఏంటి? పేరెంట్స్ పిల్లల అకౌంట్స్ కంట్రోల్ చేసేందుకు ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

**టీన్ అకౌంట్స్ అంటే ఏమిటి ?**

మెటా ప్రవేశపెట్టిన ఈ టీన్ అకౌంట్స్ ఫీచర్ 16 ఏళ్లలోపు టీనేజర్లకు భద్రతా సెట్టింగ్‌లను వర్తింపజేస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో వారి పిల్లల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పేరెంట్స్‌కు కొన్ని ప్రత్యేక టూల్స్ అందిస్తుంది. ఫాలో అవుతున్న ఖాతాల పోస్టులు మాత్రమే వీక్షించగలరు. ట్యాగ్ చేయగలరు. ఫాలో/ కనెక్ట్ అయిన ఖాతాలతోనే కాంటాక్స్ కాగలిగేలా మెసేట్ సెట్టింగ్స్ ఉంటాయి. తల్లిదండ్రులు యాక్సెప్ట్ చేశాకే ఏ కొత్త ఖాతానైనా ఫాలో చేయగలరు. సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉండటం వల్ల అసభ్యకరమైన, హానికరమైన కంటెంట్, కామెంట్స్ ఇలాంటి ఖాతాల్లో నిషేధం. ఒక రోజులో 60 నిమిషాల కంటే ఎక్కువసేపు వాడితే పేరెంట్స్‌కు అలర్ట్ మెసేజ్ వస్తుంది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ ఆటోమేటిగ్గా స్లీప్ మోడ్ ఆన్ అవుతుంది. ఆ సమయంలో నోటిఫికేషన్లు మ్యూట్ అయిపోతాయి.

**పిల్లల ఇన్‌స్టా ఖాతాను ఇలా కంట్రోల్ చేయాలి?**


తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లల ఖాతాలు కంట్రోల్‌లోకి తెచ్చుకోవాలంటే తప్పనిసరిగా వారికీ ఇన్‌స్టాలో ఖాతా ఉండితీరాలి. తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలంటే వ్యక్తిగత ఖాతా ప్రొఫైల్ ఓపెన్ చేసి అందులో ఉన్న Settings and activity" Family center ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత మీ పిల్లల ఖాతాను ఎంచుకోగానే వారి అకౌంట్‌కు రిక్వెస్ట్ వెళుతుంది. వారు యాక్సెప్ట్ చేశాకే ఖాతా పేరెంట్స్ కంట్రోల్లోకి వస్తుంది. వారు ఇతరులకు ఏం మెసేజ్ చేశారనేది చదవలేరు. కానీ, వారం రోజుల ముందు వరకూ మీ పిల్లలు ఎవరెవరితో ఛాట్ చేశారనే సంగతి తెలుస్తుంది. టైమ్ లిమిట్, స్లీప్ మోడ్ సెట్టింగ్స్‌లో మార్పులు చేసుకునే సదుపాయం ఉంది. పేరెంట్స్ అనుమతి లేకపోతే ఇవి చేయలేరు..తల్లిదండ్రులు ఓకే చెయ్యకుపండా పిల్లలు తమ ఖాతాను ప్రైవేటు అకౌంట్‌గా మార్చుకోలేరు. ఒకవేళ Account Privacyపై క్లిక్ చేసినా ఆల్రెడీ Private Account ఆప్షన్ ఎనేబుల్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. డిజేబుల్ చేయాలని ట్రై చేస్తే పేరెంట్స్ అకౌంట్ సెలెక్ట్ చేసుకోవాలని చూపిస్తుంది. Add Parent ఆప్షన్ పైనా క్లిక్ చేసి తర్వాత ఎంచుకోవాలి. అప్పుడు పేరెంట్స్‌కు మీ రిక్వెస్ట్ వెళుతుంది. వారు ఓకే చేస్తేనే టీన్ అకౌంట్ నుంచి పబ్లిక్ అకౌంట్‌గా ఛేంజ్ అవుతుంది.

## రూ.లక్ష కోట్లు వెనక్కి




**న్యూఢిల్లీ-నవభూమి:**భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. ఈ నెలలో గడిచిన రెండు వారాల్లో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.21,272 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. గత నెలలో ఏకంగా రూ.78,027 కోట్లు తరలిపోయాయి. అంటే, ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐలు దాదాపు రూ.లక్ష కోట్ల (రూ.99,299 కోట్లు) పెట్టుబడులను తరలించేశారు. అమెరికా సుంకాల వడ్డింపులతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశపరచడం, రూపాయి క్షీణత మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక డాలర్ మరింత బలపడింది.

ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ కాస్త తగ్గుముఖం పడితే ఎఫ్‌పీఐలు మళ్లీ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే బాండ్ మార్కెట్లో మాత్రం ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడులను కొనసాగించారు. గత రెండు వారాల్లో దాదాపు రూ.1,500 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేశారు.



# స్పీకర్ పట్ల అనుచిత ప్రవర్తన.. సువేందు, ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలపై వేటు



**కోల్‌కతా-నవభూమి:** స్పీకర్ పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి బీజేపీ ఎమ్మెల్యేలు అగ్నిమిత్రా పాల్, బిశ్వనాథ్ కారక్, బంకిం చంద్ర ఘోష్‌లపై సోమవారంనాడు సస్పెన్షన్ వేటు పడింది. బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకూ వీరిని స్పీకర్ సస్పెండ్ చేశారు. ఇందుకు నిరసనగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం వీరంతా సరస్వతి పూజ అంశంపై టీఎంసీ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ అసెంబ్లీ వెలుపల నిరసనకు దిగారు. ఇటీవల సరస్వతి పూజ నిర్వహణ సందర్భంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బెదిరింపులు ఎదుర్కోవలసి వచ్చిందని, దీనిపై చర్చ జరపాలని అగ్నిమిత్ర పాల్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మానంపై చర్చకు స్పీకర్ నిరాకరించారు. అయితే బీజేపీ ఎమ్మెల్యే ఆ తీర్మానాన్ని చదవి వినిపించేందుకు అనుమతి ఇచ్చారు. దీంతో సభలో దానిని పాల్ చదవి వినిపించారు. బీజేపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించారు. ఎన్నికల ప్రయోజనాల కోసం టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందనే ఆరోపణలకు దిగారు. చర్చకు పట్టుబడుతూ సువేందు నేతృత్వంలో బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లారు. బిజినెస్ పేపర్లను చించివేసి సభలోనే విసిరేయడంతో స్పీకర్ బిమన్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సువేందు అధికారి, అగ్నిమిత్ర పాల్, బంకిం ఘోష్, బిశ్వనాథ్ కారక్‌లను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేంత వరకూ సస్పెండ్ చేశారు.

## మీరు సొంత ఇల్లు కట్టుకొంటున్నారా..
### ఈ పథకం ద్వారా డబ్బుల్లొస్తాయని మీకు తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** సొంత ఇల్లు అనేది ఒక కల. సొంత ఇల్లు అనేది ఉంటే.. మనం తిన్నా.. తినక పోయినా.. ఇంట్లో గుట్టుగా బతికేయ వచ్చు. ఇది సామాన్య మధ్య తరగతి మనిషి తాలుక ఆలోచన. అందుకోసం ఏళ్లకు ఏళ్లు తరబడి కష్టించి పని చేస్తాడు. రూపాయి రూపాయి కూడబెట్టి.. ఓ ఇల్లు నిర్మించుకొంటాడు. అలాంటి వారి కోసం 2015లో నరేంద్ర మోదీ ప్రభుత్వం.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా దేశంలోని సామాన్య మానవుడు సైతం సొంత ఇల్లు నిర్మించుకోవాలంటే.. అతడికి కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని అందిస్తుంది. అంటే వేడి నీళ్లకు చన్నీళ్లన్న మాట. ఆదాయం ఆధారంగా ఈ పథకం ద్వారా ప్రజలు ప్రయోజనం పొందగలుగుతారు. అయితే ఈ పథకంతో బలహీన వర్గాలు, స్వల్ప ఆదాయ వర్గాలతోపాటు మధ్య ఆదాయ వర్గాలకు బహుళ ప్రయోజనాలు అందనున్నాయి. నేటి వరకు కోట్లాది మంది ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు. అవి ఎలాగంటే. .ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద.. బలహీన వర్గాలు స్వల్ప ఆదాయ వర్గాలు పాటు మధ్య ఆదాయ వర్గాలు అనే మూడు వర్గాలకు ప్రయోజనాలు అందించబడతాయి. బలహీనవర్గాలు అంటే.. వారికి వార్షికంగా రూ.3 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న ఆర్థికంగా బలహీన వర్గాలు.. వీరు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతారు. వీరితోపాటు స్వల్ప ఆదాయ వర్గంతోపాటు మధ్య ఆదాయ వర్గం ప్రజలు.. వారి వార్షిక ఆదాయం రూ. 3 నుంచి రూ. 6 లక్షల వరకు.. అలాగే రూ.6 నుండి రూ.12 లక్షల వరకు ఉంటుంది, వారు సైతం ఈ పథకం ద్వారా మంచి ప్రయోజనాన్ని పొందుతారు.

**ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే.. ఇలా చేయాలి..**

ఈ పథకానికి మీరు అర్హులైతే.. మీరు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. అందులో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది కాకుండా.. సమీపంలోని ప్రభుత్వ బ్యాంకు లేదా అధీకృత కేంద్రం నుంచి సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి మాత్రం ఈ పథకం వర్తించదు.. ఎందుకంటే..?

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ఇప్పటికే ఎవరైనా వారి కుటుంబ సభ్యులు పేరు మీద పక్కా ఇల్లు ఉంటే వారికి ఈ పథకం వర్తించదు. అలాగే ఇప్పటికే ఏదైనా ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా ప్రయోజనం పొందినప్పటికీ.. మీరు ఈ పథకం యొక్క ప్రయోజనం పొందలేరు.

## యూపీ స్కూల్‌కు 1965 యుద్ధ వీరుడి పేరు తొలగింపు.. ప్రధాని పేరు పెట్టడంపై రచ్చ..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ లోని ఘాజీపూర్ విద్యా యంత్రాంగం చేసిన ఓ పని తీవ్ర విమర్శల పాలవుతోంది. ధాముపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పేరును మార్చడం ఆగ్రహ జ్వాలలను రగిలిస్తోంది. గతంలో ఈ పాఠశాలకు 1965 యుద్ధ వీరుడు వీర్ అబ్దుల్ హమీద్ పేరు పెట్టారు. తాజాగా అతడి పేరును తీసేసి ప్రధానమంత్రి మోదీపేరును పెట్టారు. దీంతో అమరవీరుడి కుటుంబ సభ్యులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి అబ్దుల్ హమీద్ పేరును తీసేయడంపై ఆయన మనవడు జమీల్ ఆలం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. తన తాత భారతదేశం కోసం చేసిన అత్యున్నత త్యాగానికి గౌరవసూచకంగా పాఠశాలకు అతడి పేరు పెట్టారని, అధికారులు ఏకపక్షంగా ఇలా మార్చడం సరికాదని, ఇది అమర వీరుడిని అవమానించడమేనని విమర్శించాడు. అంతేకాదు ఈ విషయమై ప్రాథమిక విద్యా అధికారికి తన ఫిర్యాదు చేశాడు, తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరాడు. అయితే ఈ విషయంపై పాఠశాల హెడ్మాస్టర్ వాదన మరో రకంగా ఉంది. తమ పాఠశాలకు అబ్దుల్ హమీద్ పేరు అధికారికంగా పాఠశాల పత్రాలలో నమోదు కాలేదని చెబుతున్నారు.ఏదేమైనా ఈ వివాదంపై ప్రాథమిక విద్యా అధికారి దర్యాప్తు ప్రారంభించారు. తాను స్వయంగా పాఠశాలను సందర్శించి ఈ విషయంపై దర్యాప్తు చేస్తానని రావు హామీ ఇచ్చారు. ఏదైనా వ్యత్యాసాలు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం, యుద్ధ సమయాల్లో పోరాడి మరణించిన ముస్లిం యోధులను ఉద్దేశపూర్వకంగానే అవమానిస్తున్నారని, స్థానిక ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ విమర్శించారు. అబ్దుల్ హమీద్ 5వ తేదీ వరకు చదువుకున్న పాఠశాలను కనీసం ఆయన జ్ఞాపకార్థంగా ఉండనివ్వాలని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

## సీఎం ప్రకటనలో జాప్యం వెనుక కారణమదే..

**న్యూఢిల్లీ-నవభూమి:** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి పది రోజులైనా ముఖ్యమంత్రిని, మంత్రివర్గాన్ని ప్రకటించే విషయంలో జరుగుతున్న జాప్యంపై మాజీ ముఖ్యమంత్రి అతిషి విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాన్ని నడపగలిగే నాయకుడెవరూ బీజేపీలో లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఆమె మాట్లాడుతూ, దేశ రాజధానిని పాలించగలిగే విశ్వసనీయుడైన నాయకుడు వారికి (బీజేపీ) లేరని అన్నారు.'ఎన్నికల ఫలితాలు ప్రకటించి పది రోజులైంది. ఫిబ్రవరి 9వ తేదీనే బీజేపీ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించి తక్షణమే అభివృద్ధి పనులు ప్రారంభిస్తుందని ప్రజలు అనుకున్నారు. అయితే ఆ పార్టీలో ఢిల్లీని సమర్ధవంతంగా పాలించగలిగే నేత లేదని ఇప్పుడు అర్థమైంది" అని అతిషి అన్నారు. బీజేపీ నుంచి గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో ఒక్కరిపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నమ్మకం లేదని, ఆ పార్టీకి ఒక విజన్ కానీ, ప్రభుత్వాన్ని నడపగలిగే వ్యూహం కానీ లేవని అతిషి విమర్శించారు. ప్రభుత్వాన్ని నడిపించే సత్తా లేని నేతలు ప్రజల అభివృద్ధికి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు.

**20న కొత్త సీఎం ప్రమాణస్వీకారం**

బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం, కొత్తగా ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో ఈనెల 19న శాసనసభాపక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేత ఎంపిక జరుగుతుంది.

# ప్లీజ్ ఉద్యోగం ఇవ్వండి చాలు.. ఫ్రీగా పనిచేస్తా.. బెంగళూరు టెకీ పోస్ట్ వైరల్




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంజినీరింగ్ పూర్తిచేసిన ఓ యువకుడు.. ఉద్యోగం కోసం రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నా ఎక్కడా అవకాశం దొరక్కపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. అనుభవం లేదంటూ తిరస్కరణలను ఎదుర్కొన్న అతడు తన గోడును వెళ్లబోసుకోడానికి సోషల్ మీడియాను ఎంచుకున్నాడు. సామాజిక మాధ్యమం వేదికగా తన రెజ్యూమేను షేర్ చేసిన యువకుడు.. మారుమూల లోకేషన్‌లో అయినా తనకు ఉద్యోగం ఇవ్వండి చాలు, జీతం ఇవ్వకపోయినా పర్వాలేదు అంటూ వేడుకున్నాడు. ప్రస్తుతం ఆ పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. బెంగళూరుకు చెందిన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ పోస్ట్‌కు నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. రెడ్డిట్‌లో రెజ్యూమేను పోస్ట్ చేసిన గ్రాడ్యుయేట్" 2023లో ఇన్ఫర్మేషన్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కోర్సులో బీఈ చేశాను.. ప్రస్తుతం ఉద్యోగ వేటలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాను.. నా రెజ్యూమేను తగులబెట్టేసినా పర్లేదు కానీ నాకు సాయం చేయండి.. వీలైనంత త్వరగా మారుమూల ప్రాంతంలో అయినా జీతం లేకుండా ఉచితంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను' అని వాపోయాడు. తనకు జావా, పైథాన్, క్లౌడ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్, ఏపీఐ, డాకర్, కుబేర్‌నెట్స్, తదితర వాటిలో ప్రావీణ్యం ఉందని చెప్పాడు. ఇలా చేయడం వల్ల కనీసం అనుభవమైనా వస్తుందని అన్నాడు. ఈ పోస్టుపై స్పందించిన పలువురు.. అతడికి సలహాలు, సూచనలు చేశారు. సీవీని మరింత మెరుగ్గా సిద్ధం చేసుకోమని సూచించారు. మరికొందరు మెయిల్ ద్వారా తమకు పంపాలని, ఆఫర్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, ఇంకొందరు హైబ్రిడ్ లేదా వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగం ఇప్పిస్తానని అన్నారు. అయితే, టెక్ పరిశ్రమలో ఒడిదొడుకులకు ఈ పోస్ట్ అద్దంపడుతోంది. పది రోజుల కిందట దేశీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ మైసూర్ క్యాంపస్‌లోని 700 మందిని సామూహికంగా తొలగించడంపై కలకలం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ఐటీ ఉద్యోగుల సంఘం ఫిర్యాదు చేయడంతో కేంద్ర కార్మిక శాఖ స్పందించింది. అవసరమైన చర్యలు తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగానికి ఇదో ఉదాహరణ. ఏటా లక్షల్లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకొస్తున్నా.. కొంత మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయి.

# చైనాను శత్రువులా చూడొద్దు..
### మరోసారి కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై దుమారం



**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు. ఓ ఇంటర్వ్యూలో శ్యామ్ పిట్రోడా మాట్లాడుతూ.. చైనా పట్ల భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య వైరాన్ని పెంచుతోందని అన్నారు. %"చైనా పట్ల భారత్ వైఖరి ముందు నుంచి ఘర్షణాత్మకంగానే ఉంది.. మనం అనుసరిస్తోన్న విధానం దేశానికి కొత్త శత్రువులను సృష్టిస్తోంది.. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. ఇప్పటికైనా భారత్ వైఖరిలో మార్పు రావాలి.. ఇది కేవలం చైనాకు మాత్రమే కాదు ఇతర దేశాలకు వర్తిస్తుంది. అయినా చైనా నుంచి ఏమి ముప్పుందో నాకు అర్థం కావడం లేదు. చైనాను అమెరికా తరచూ శత్రువుగా పేర్కొంటూ.. భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది.. అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత వేగంగా... పేద దేశాలు మరింత వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.. మరోవైపు, అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధి రేటు తగ్గుతోంది.. ఈ దేశాల జనాభాలో వృద్ధులు ఎక్కువగా ఉంటున్నారు.. ఇక, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత ఎక్కువగా ఉంది.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మనం ముందుకెళ్లాలి' అని పిట్రోడా సూచించారు. అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా ప్రపంచ దేశాలు సంబంధాలు, కమ్యూనికేషన్ పెంచుకుని. అవసరమైన సమయంలో ఒకరొకరు సహకారం అందించుకోవాలని అన్నారు. కాగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి చైనా అంటే అమితమైన ప్రేమ అని, అందుకు పిట్రోడా వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడింది.'మన భూభాగంలో 40,000 చదరపు కిలోమీటర్లను చైనాకు అప్పగించిన వారికి ఇప్పటికీ ఆ దేశం నుంచి ఎటువంటి ముప్పు కనిపించడం లేదు.. కాంగ్రెస్ పార్టీకి చైనా పట్ల ఉన్న అమితమైన అభిమానం వెనుకున్న రహస్యం 2008 కాంగ్రెస్-చైనా కమ్యూనిస్ట్ పార్టీ మధ్య జరిగి అవగాహన ఒప్పందంలో దాగి ఉంది' అని బీజేపీ జాతీయ అధికారి ప్రతినిది తుహిన్ సిన్హా ఆరోపించారు. అమెరికాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి కొనసాగుతోన్న ఉద్రిక్తతల నివారణకు సాయం చేస్తానంటూ ట్రంప్ చేసిన ప్రతిపాదనను భారత్ సున్నితంగా తిరస్కరించింది. పొరుగు దేశాలతో ఉన్న వివాదాల పరిష్కారం కోసం భారత్ ఎప్పుడూ ద్వైపాక్షిక చర్చలనే మార్గంగా ఎంచుకుంటుందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి స్పష్టం చేశారు. దీంతో శామ్ పిట్రోడా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, పిట్రోడా వివాదాస్ప వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయన భారతీయుల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఇది కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేయగా.. శామ్ పిట్రోడా వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటన చేసింది.

## ఢిల్లీలో స్వల్ప భూకంపానికే బాంబు పేలినంత సౌండ్.. ఎందుకంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశరాజధాని సహా అనేక రాష్ట్రాలను సోమవారం ఉదయం భూకంపం కుదిపేసింది. మరీ ముఖ్యంగా ఢిల్లీ ప్రజలను భూ ప్రకంపనలతో పాటు బూమ్ అంటూ పెద్ద పెద్ద పేలుళ్ల హడలెత్తించాయి. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతతో భూమి కంపించినా.. బూమ్ అంటూ తీవ్ర శబ్దాలు వెలువడటం వెనకగల కారణాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ గుర్తించింది. సోమవారం ఉదయం దేశరాజధాని ఢిల్లీ సహా అనేక రాష్ట్రాలను భూకంపం కుదిపేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, హర్యానాల్లో వివిధ స్థాయిల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. దీంతో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భయంతో ఇళ్లలోంచి పరుగుల తీశారు. ఢిల్లీలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.0గా నమోదైనప్పటికీ.. బూమ్ అంటూ పెద్ద శబ్దం వినరావడంతో ప్రజలు భయాందోళనలతో హడలిపోయారు. ఇలా ఎందుకు జరిగిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ అధికారులు పరిశీలించగా అసలు నిజం వెలుగులోకొచ్చింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ప్రకారం భూకంప కేంద్రం ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీకి దగ్గరలో దాదాపు 5 కిలోమీటర్ల లోతులో ఏర్పడింది. ఈ భూకంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించినట్లు అధికారిక ఆధారాలు లేవు. అయితే, భూకంపం సమయంలో ఢిల్లీ వాసులు కొన్ని సెకన్ల పాటు పెద్ద శబ్దాలు కూడా రావడంతో వణికిపోయారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ అనేక చిన్న, తక్కువ తీవ్రత గల భూకంపాలు సంభవించాయి. 2015లో ఇక్కడ 3.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. 5 లేదా 10 కిలోమీటర్ల లోతులో ఉద్భవించే నిస్సార భూకంపాలు సాధారణంగా లోతైన భూకంపాల కంటే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి.

**బూమ్ శబ్దం ఎందుకొస్తుందంటే?**

భూకంపం సమయంలో వినిపించే బూమ్ అనే పేలుడు శబ్దాలు సాధారణంగా నిస్సార-కేంద్రీకృత (తక్కువ లోతులో భూకంప కేంద్రం ఉంటే) భూకంపాల సమయంలో సంభవిస్తాయి. %ఖు% జియోలాజికల్ సర్వే ప్రకారం, ఇలాంటి భూకంపాల నుంచి వచ్చే అధిక-ఫ్రీక్వెన్సీ కంపనాలు భూమిని కుదిపేసి స్వల్పకాలిక భూకంప తరంగాలను ఉత్పత్తి చేస్తాయి. ఇవి గాలిలో ప్రయాణించి ధ్వని తరంగాలుగా మారుతాయి. దీని అర్థం భూకంప కేంద్రం భూమికి దగ్గరగా ఉన్నందున ఎక్కువ శక్తి, ధ్వని ఉత్పత్తి అవుతాయి. కొన్ని సందర్భాల్లో భూకంప ప్రకంపనలు లేకపోయినా కేవలం ధ్వనిని మాత్రమే ఏర్పడే ఛాన్స్ ఉంటుంది. ఢీల్లీలో భూకంపానికి కారణం..ఢిల్లీ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం ఢిల్లీ భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న జోన్ ఉంది. ఈ ప్రాంతంలో సాధారణంగా 5 నుంచి 6 తీవ్రతతో భూకంపాలు సంభవిస్తాయి, అప్పుడప్పుడు 7 నుండి 8 తీవ్రతతో కూడా భూకంపాలు వచ్చే అవకాశం ఉంది. అయితే, భూకంప జోన్ అనేది కాలక్రమేణా మారే నిరంతర ప్రక్రియ. ఉత్తర భారతదేశంలో భూకంపాలు హిమాలయ ప్రాంతంలోని భారతదేశ భూ ఫలకం, యురేషియన్ ఫలకం ఢీకొనడం వల్ల సంభవిస్తాయి. ఈ ప్లేట్లు ఢీకొన్నప్పుడు అవి ఒత్తిడిలో ఉన్న స్ప్రింగ్ లాగా శక్తిని నిల్వ చేస్తాయి. ఈ ప్లేట్ల కదలికల్లో మార్పులు ఏర్పడితే ఆ శక్తి విడుదలై భూకంపానికి కారణమవుతుంది.

### అదృష్టం అగ్నిప్రమాదం నుంచి బయటపడేస్తే..
# దరిద్రం అబుదాబి తీసుకెళ్లి మరణశిక్ష వేసింది!



**న్యూఢిల్లీ-నవభూమి:** జీవితంపై ఎన్నెన్నో ఆశలతో ఓ వ్యక్తి మాటలు నమ్మి అబుదాబి వెళ్లింది. చివరకు పని మనిషిగా మారి జీవితాన్ని నరక ప్రాయం చేసుకుంది. అది చాలదన్నట్లు ఓ కేసులో ఇరుక్కోగా.. అక్కడి కోర్టు సదరు మహిళకు ఉరిశిక్ష వేసింది. చివరి కోరిక ఏంటని అడగ్గా.. తల్లిదండ్రులతో మాట్లాడాలని ఉందని చెప్పింది. ఈక్రమంలోనే పోలీసులు వారికి ఫోన్ చేయగా.. అమ్మా, నాన్నా అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.నేను ఏ తప్పూ చేయలేదు.. కానీ చనిపోతున్నా, ఇదే నా చివరి ఫోన్ కాల్ అంటూ చెప్పి పెట్టేసింది. ఆపై ఏం జరిగిందనేది ఆ ముసలి తల్లిదండ్రులకు తెలియక.. గుండెలవిసేలా రోదిస్తున్నారు. కూతురు బతికే ఉందా, చనిపోయిందా అనేది కూడా ఎవరూ చెప్పట్లేదు. ప్రతీ ఒక్కరి గుండెల్ని మెలిపెట్టే ఈ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఉత్తర ప్రదేశ్‌లోని బండా జిల్లా గోయ్రా ముగ్లి గ్రామానికి చెందిన షెహజాది 33 ఏళ్ల వయసు. అయితే 2020లో ఈమె ఇంట్లో వంట చేస్తుండగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈక్రమంలోనే ఒళ్లంతా కాలిపోగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. మొహమంతా కాలిన గాయాలతో అంద వికారంగా తయారైన అదృష్టవశాత్తు ప్రాణాలు నిలిచాయి. కొన్నాళ్ల తర్వాత షెహజాదికి.. ఉజైర్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఇక్కడ జీవితం ఇలాగే ఉంటుంది.. అబుదాబి వెళ్తే బాగా సంపాదించుకుని హాయిగా బతకొచ్చని చెప్పాడు. ఉజైర్ మాటలు నమ్మిన ఈమె దుబాయ్ వెళ్లేందుకు సిద్ధం అయింది.

ఈక్రమంలోనే 2021లో ఆగ్రాకు తీసుకెళ్లి తన చుట్టాలు అయిన ఫైజ్, నాడియా దంపతులకు అమ్మేశాడు ఉజైర్. ఇక చేసేదేమీ లేక షెహజాది వాళ్లతో పాటు అబుదాబీకి వెళ్లింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఫైజ్, నాడియా దంపతులకై మానవ అక్రమ రవాణా కేసు నమోదు అయింది. అయితే ఇదే సమయంలో షెహజాది వారి బిడ్డ బాగోగులు చూస్తూ పని మనిషిగా పనులు చేస్తోంది. కోర్టు కేసు తేలకముందే ఈ చిన్నారి చనిపోవడంతో.. ఫైజ్, నాడియా దంపతులు షెహజాదిపై కేసు పెట్టారు. కావాలనే ఆమె తమ బిడ్డను చంపిందంటూ ఆరోపించారు. ఈక్రమంలోనే అక్కడి పోలీసులు షెహజాదిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. తన తప్పేమీ లేదని.. వారు ఇచ్చిన మందులు వేయడం వల్లే బిడ్డ చనిపోయిందని షెహజాది వాదించింది. కానీ అది నమ్మని న్యాయస్థానం ఆమెకు మరణశిక్షను విధించింది. ఈ విషయం తెలుసుకున్న యూపీలోని షెహజాది తండ్రి షబ్బీర్ ఖాన్.. తమ కూతురును కాపాడమంటూ ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశాడు. రోజూ తిరుగుతూనే ఉన్నాడు.అయితే ఫిబ్రవరి 16వ తేదీన అక్కడి జైలు అధికారులు షెహజాదిని చివరి కోరిక ఏంటని అడగ్గా.. తల్లిదండ్రులతో మాట్లాడాలని ఉందని చెప్పింది. దీంతో వాళ్లు యూపీలోని ఆమె ఇంటికి ఫోన్ చేయగా.. షెహజాది తల్లిదండ్రులతో మాట్లాడుతూ కన్నీటి పర్యంతం అయింది. తానే తప్పు చేయలేదని.. ఇంకా కొన్ని గంటల్లోనే చనిపోబోతున్నట్లు వివరించింది. ఇదే నా చివరి ఫోన్ కాల్ అంటూ పెట్టేసింది.ఆపై వీళ్లు ఫోన్ చేసినా కలవకపోవడం.. తమ బిడ్డకు శిక్ష పడిందా లేదా తెలియక తల్లిదండ్రులు ఇద్దరూ గుండెలవిసేలా రోదిస్తున్నారు. మరోవైపు బిడ్డను కాపాడాలంటూ రాష్ట్రపతిని, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే తమ బిడ్డ బతికే ఉందా.. లేక శిక్ష పడి ప్రాణాలు కోల్పోయిందో చెప్పాలని అంటున్నారు.

## ఎన్నికల అడ్డాలో పిఎం కిసాన్ ఇన్‌స్టాల్‌మెంట్

**పాట్నా-నవభూమి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 24న భాగల్‌పూర్‌లో పర్యటించనున్నారు. ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ప్రధాని వెంట బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాల్గొంటారు. ఈ సభకు సుమారు 5 లక్షల మంది రైతులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కిసాన్ సమ్మాన్ నిధి 19వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను ప్రధాని విడుదల చేస్తారు. ప్రధాని పర్యటన వివరాలను బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ తెలియజేస్తూ, ప్రధాని సభలో భాగల్‌పూర్, ముంగెర్, బెగుసరాయ్ సహా 13 జిల్లాలకు చెందిన ప్రజలు, సీనియర్ ఎన్డీయే నేతలు పాల్గొంటారని చెప్పారు. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా సీట్లను బీజేపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పటిష్టమైన ఎన్డీయే కూటమి, డబుల్ ఇంజన్ ప్రభుత్వం, ప్రధాని మోదీ, నితీష్ కుమార్ నాయకత్వం తమకు అఖండ విజయం అందిస్తుందన్నారు. "ఢిల్లీ తరహాలోనే రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మేము గెలుస్తాం" అని చెప్పారు.

**ఢిల్లీ ఎన్నికల ప్రభావాన్ని కొట్టివేసిన లాలూ**

కాగా, ఢిల్లీ ఎన్నికల ప్రభావం బీహార్ ఎన్నికలపై ఉండదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశమే లేదన్నారు. "బీజేపీని ప్రజలు ఇప్పుడే గుర్తించారు. వాళ్లెలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు? మేము (ఆర్జేడీ) ఇక్కడ ఉండగా బీజేపీ ఎలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది?" అని ప్రశ్నించారు. 243 నియోజవర్గాలున్న బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లలో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

### మాతో పెట్టుకుంటే నిప్పుతో గేమ్స్ ఆడటమే..
# కేంద్రానికి సీఎం కుమారుడు వార్నింగ్



**చెన్నై- నవభూమి:** కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య హిందీ వివాదం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. తాజాగా, త్రిభాషా విధానంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. తాము ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నామని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంది. అంతేకాదు, తమిళనాడుతో పెట్టుకోవడమంటే నిప్పుతో చెలగాటమాడినట్టేనని స్పష్టం చేసింది. భాష, జాతి స్పృహ వచ్చిన తర్వాతే తమిళులకు రాజకీయాలు వచ్చాయని ఈ మేరకు ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి హెచ్చరికలు చేశారు. 'మా నడుముకు సిద్ధాంతం అనే పంచె వచ్చిన.. తర్వాతే భుజాన పదవి అనే కండువా వచ్చింది.. ఆర్థిక హక్కు కోరితే హిందీని అంగీకరించాలని తమిళ నాడును బెదిరించడం ఎంతవరకు సమంజసం.. తమిళనాడును రెచ్చగొట్టడం నిప్పుతో చెలగాటమాడటంతో సమానం.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చరిత్ర చూస్తే అది మీకు అర్థం అవుతుంది... అనేక రాష్ట్రాల కలయికతో ఏర్పడేదే కేంద్ర ప్రభుత్వం.. మా పిల్లల చదువు కోసం నిధినే తాము అడుగుతున్నాం.. మీరు ఇచ్చేవాళ్లు మేము పుచ్చుకునే వాళ్లమని భావించి అహంకారం ప్రదర్శించవద్దు... తమిళనాడు దీన్ని సహించదు" అని ఉదయనిధి ఘాటుగా తెలిపారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ సైతం ఎక్స్ (ట్విట్టర్)లో తీవ్రంగా స్పందించారు. గర్వంగా మాట్లాడితే తమిళుల విశ్వరూపాన్ని ఢిల్లీ చూడాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. 'భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉండాలి' అనే కేంద్ర మంత్రి (ధర్మేంద్ర ప్రధాన్) త్రిభాషా సూత్రాన్ని 'రూల్ ఆఫ్ లా' అంటున్నారు.. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేస్తుందో మంత్రి చెప్పగలరా?' అని స్టాలిన్ ప్రశ్నించారు. ఇండియా అనేది రాష్ట్రాల యూనియన్, ఉమ్మడి జాబితాలో విద్య ఉందని, దానికి కేంద్రం గుత్తాధిపత్యం కాలేదని స్పష్టం చేశారు. త్రిభాషా సూత్రాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు నిధులు ఇవ్వబోమని బెదిరింపులకు పాల్పడుతోన్న కేంద్రమంత్రి వైఖరిని తమిళులు సహించరని ఉద్ఘాటించారు 'మా హక్కుల గురించి మేము అడుగుతున్నాం.. ఏదో మీ వ్యక్తిగత ఆస్తిని కోరినట్టు గర్వంగా మాట్లాడితే తమిళుల విశ్వరూపాన్ని ఢిల్లీ చూడాల్సి ఉంటుంది' అని తెలిపారు.



## బ్రహ్మనందం కొడుక్కి కలిసిరాని నయా సాల్

పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం అత్యధిక చిత్రాలలో నటించిన హాస్యనటుడిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ చోటు దక్కించుకున్నారు. ఆయన పెద్ద కొడుకు రాజా గౌతమ్ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నటుడిగా సినిమాల్లో చేస్తుంటే.. చిన్న కొడుకు సిద్ధార్థ్ దర్శకత్వ శాఖలో రాణించేందుకు కృషి చేస్తున్నాడు. రాజా గౌతమ్ ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన మనవడికి అన్నీ వాళ్ళ తాత పోలికలే వచ్చాయని, సెల్ ఫోన్‌లో ఫోటోలను అద్భుతంగా తీస్తుంటాడని బ్రహ్మానందం ఆ మధ్య అన్నారు. ఇదిలా ఉంటే... రాజా గౌతమ్ మాత్రం ఇరవై యేళ్ళు గడిచినా సరైన బ్రేక్ రాక ఇంకా తడబడుతూనే ఉన్నాడు.

అప్పుడెప్పుడో 2004లో అతని మొదటి సినిమా 'పల్లకిలో పెళ్ళికూతురు' ) విడుదలైంది. డాన్స్ మాస్టర్ సుచిత్ర దర్శకురాలిగా పరిచయం అయిన ఈ మూవీకి కె. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. ఆ తర్వాత మాత్రం రాజా గౌతమ్ కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్‌కే ప్రాధాన్యమిస్తూ వచ్చాడు. నటుడిగా అతనికి ఇందులో కొన్ని సినిమాలు పేరు తెచ్చిపెట్టినా కమర్షియల్ సక్సెస్‌ను మాత్రం అందుకోలేకపోయాడు.



## శ్రీలీలతో లిప్ కిస్సులు...ఇంటిమేట్ సీన్సా?



యంగ్ బ్యూటీ శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ కన్ఫమ్ అయిన సంగతి తెలిసిందే. అమ్మడికి హిట్ ఫ్రాంచైజీ ఆశీకీ 3లో నటించే ఛాన్స్ వరించింది. ఇందులో కార్తీక్ ఆర్యన్‌కి జోడీగా నటిస్తుంది. అనురాగ్ బసు తెరకెక్కి స్తున్నాడు. ఫాంలో ఉన్న బాలీవుడ్ భామలందర్నీ కాదని మరీ శ్రీలీలను హీరోయిన్ పాత్రకు ఎంపిక చేసారు. పుష్ప-2లో కిసిక్ పాటతో అమ్మడు పాన్ ఇండియాలో గుర్తింపు దక్కించుకుంది. ఇప్పుడా క్రేజ్ హీరోయిన్‌గా ప్రమోట్ చేసింది. ఇంతవరకూ బాగానే ఉంది. ఇప్పటివరకూ శ్రీలీల రొమాంటిక్ సన్నివేశాల్లో నటించలేదు. చేసింది తెలుగు సినిమాలే కాబట్టి అలాంటి ఛాన్స్ కూడా రాలేదు. లిప్ లాక్... ఇంటిమేట్ సీన్లు...బికినీ సీన్లు వంటివి చేసింది లేదు. కానీ ఆశీకీ3 అంటే రొమాంటిక్ స్టోరీ. బ్యూటీ ఫుల్ లవ్ స్టోరీతో పాటు రొమాంటిక్ సన్నివేశాలకు అనురగ్ బసు పెద్ద పీట వేస్తాడు. లిప్ లాక్ ఇంటిమేట్ సీన్లు లేకుండా ఆశీకీ ఫ్రాంచైజీనే లేదు. అందులోనూ ఇప్పటి యువతని కనెక్ట్ చేస్తూ చేయాల్సిన చిత్రమిది. దీంతో సినిమాలో లెక్కకు మిక్కిలి రొమాంటిక్ సన్నివేశాలు..ఇంటిమేట్ సీన్స్ ఉంటాయనే ప్రచారం ఇప్పటికే బాలీవుడ్ మీడియాలో జరుగుతోంది. దీంతో కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల అలాంటి సన్నివేశాల్లో నటించడానికి అన్ని రకాలుగానూ సిద్ధ పడాల్సి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ప్రేమలో ఘాడతను చెప్పే క్రమంలో బాలీవుడ్ చిత్రాల్లో ఇలాంటి సన్నివేశాలు సహజంగానే ఉంటాయి. అందులోనూ నేటి ట్రెండ్‌ని అనుసరించి చేయాల్సిన సన్నివేశాలు కాబట్టి మరింత జోష్‌గా శ్రీలీల ఆయా సన్నివేశాల్లో నటించాల్సి ఉంటుంది. రొమాంటిక్ ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వడం అన్నది శ్రీలీలకు కొట్టిన పిండి. తానేంత బోల్డ్ అన్నది కిసిక్ పాటతోనే ప్రూవ్ చేసింది. ఈనేపథ్యంలో ఆషీకీ 3లో అలాంటి సన్నివేశాలు శ్రీలీకు పెద్ద విషయం కాదన్నది కాదనలేని నిజం.

## సమంత మ్యాజికల్ లుక్.. స్టైలిష్ గౌనులో కిర్రాక్ స్టిల్స్



సినీ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత రూత్ ప్రభు, తన అందం, అభినయం, స్టైల్‌తో ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తూనే ఉంటారు. సినిమాల్లో నటనలో తనదైన మార్క్ చూపించిన

సమంత, ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఒక స్టైల్ ఐకాన్‌గా మారిపోయారు. ఇటీవల ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోషూట్ స్టిల్స్ మరోసారి అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైట్ అండ్ బ్లూ కలర్ డ్రెస్‌లో ఆమె స్టన్నింగ్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఫోటోల్లో సమంత ఒక వైట్ స్లీవ్‌లెస్ టాప్, బ్లూ షేడ్స్‌తో మిక్స్ అయిన ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కనిపిస్తోంది. ఆమె స్టైల్‌ను మరింత హైలైట్ చేస్తూ ఉన్న ఈ డ్రెస్, సింప్లిసిటీకి, క్లాసీ లుక్‌కి ఒక మంచి ఉదాహరణ. హై ఫ్యాషన్ అవుట్‌ఫిట్‌లో కూడా సమంత తన నేచురల్ బ్యూటీని కాపాడుకోవడం విశేషం. మెసీ హెయిర్, మృదువైన మేకప్, సోఫ్ట్ టోన్ లిప్ కలర్ ఆమె లుక్‌కు మరింత అందం తెచ్చాయి. ఈ ఫోటోషూట్‌లో సమంత ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్‌కు ప్రత్యేక ఆకర్షణ ఉంది. స్టిల్‌లో కనిపించే ఆమె నడక, గౌనులో ఉండే స్వభావిక మోషన్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. ఆమె క్యాప్షన్‌లో సెలీనా గోమెజ్ సాంగ్ లిరిక్స్‌ను జత చేయడం అభిమానుల్లో మరో ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. ఫ్యాన్స్ ఈ ఫోటోలను చూసి "క్లాసీ అండ్ ఎలిగెంట్" అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొంతమంది ఆమె గ్లామర్ వేరే లెవల్‌కి వెళ్లిపోయిందని అంటుంటే, మరికొందరు సమంత ఎప్పుడూ ట్రెండ్స్‌ను ముందే ఫాలో అవుతుందని ప్రశంసిస్తున్నారు. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్: మేకర్స్ హై లెవెల్ కాన్ఫిడెన్స్ ప్రస్తుతం సమంత తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే దిశగా ప్రయాణం కొనసాగిస్తూనే, కొన్ని ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్స్‌ను అంగీకరించినట్లు టాక్. మరోవైపు, ఓ వెబ్ సిరీస్‌తో బిజీగా ఉన్నారు. టాలీవుడ్‌లోనూ ఆమె తిరిగి సినిమాల్లో కనిపించే అవకాశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. కానీ ఎలాంటి సినిమా ఎనౌన్స్ మెంట్స్ లేకున్నా, సమంత తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌తో మాత్రం ట్రెండింగ్ లోనే



## ఆమె మళ్ళీ వచ్చింది!

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న SSMB29 గురించి ప్రతిరోజూ ఏదో ఒక కొత్త అప్డేట్ వస్తూనే ఉంది. ఈసారి కథానాయిక ప్రియాంక చోప్రా హైదరాబాద్‌లో అడుగుపెట్టడం చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న ప్రియాంక, చాలా కాలం తర్వాత ఓ భారీ తెలుగు చిత్రంలో నటించనుండటంతో ఆసక్తి నెలకొంది. ఇటీవల ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన వీడియోను షేర్ చేశారు. ఇక ఆమెను ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కూడా మీడియా స్పాట్ చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. తమ్ముడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకలకు బ్రేక్ తీసుకున్న ప్రియాంక, ఇప్పుడు %యావీదీ%29 కోసం మళ్లీ హైదరాబాద్‌లో కనిపించారు. ఇప్పటికే జనవరిలో సినిమా వర్క్ మొదలైంది. ఆ సమయంలో వర్క్ షాప్ తో పాటు పూజా కార్యక్రమాలు జరిగాయని టాక్. ప్రియాంక కూడా ఆ లాంచ్ వేడుకలో పాల్గొంది. అనంతరం ఆమె సోదరుడి వివాహం కోసం బ్రేక్ తీసుకొని మళ్ళీ రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన మరొక షెడ్యూల్ ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రాపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పాన్ వరల్డ్ రేంజ్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను నిర్మాత నారాయణ సుమారు రూ. 1000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు నానా పాటేకర్, మలయాళ స్టార్ ప్రిత్విరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషించనున్నారని తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు జక్కన్న క్యారెక్టర్లపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కనీసం షూటింగ్ స్టార్ట్ అయ్యింది అనే విషయంలో కూడా వివరణ ఇవ్వలేదు. మహేష్ బాబు సరసన ప్రియాంక నటించడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. % మేకర్స్ హై లెవెల్ కాన్ఫిడెన్స్ ఈ ఇద్దరి జోడీ తెరపై ఎలా ఉంటుందనేది అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాజమౌళి ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్నారు. అడ్వెంచర్, యాక్షన్ మిశ్రమంగా ఉండే ఈ సినిమా గ్లోబల్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందుతోంది. ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి అప్డేట్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. మొత్తానికి ప్రియాంక హైదరాబాద్ చేరుకోవడంతో 29 తాజా షెడ్యూల్ మరింత ఆసక్తికరంగా మారింది. మహేష్, రాజమౌళి, ప్రియాంక, నానా పాటేకర్, ప్రిత్విరాజ్ వంటి స్టార్ కాస్టింగ్‌తో ఈ సినిమా పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా రికార్డులు తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

## సిద్ధూతో నాగ వంశీ చెప్పిన మూవీ అదేనా?

టాలీవుడ్ లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా కెరీర్ ను మొదలుపెట్టిన సిద్దు జొన్నలగడ్డ ఇప్పుడు సక్సెస్‌ఫుల్ హీరోగా ముందుకు దూసుకెళ్తున్నాడు. నటనతో మాత్రమే కాకుండా రైటర్ గా కూడా తనదైన టాలెంట్ ను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం సిద్ధూ తో సినిమా చేస్తే మినిమం గ్యారెంటీ ఉంటుందనే రేంజ్ కు అతను చేరుకున్నాడు. సిద్దు ఎన్ని సినిమాలు చేసినా తనకు మంచి ఫామ్, క్రేజ్, ఫాలోయింగ్ తెచ్చిపెట్టింది మాత్రం టిల్లు ఫ్రాంచైజ్ సినిమాలే. డీజే టిల్లు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు సిద్దు. గతేడాది వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి సిద్ధూ మార్కెట్ ను మరింత పెంచింది. మేకర్స్ హై లెవెల్ కాన్ఫిడెన్స్ సిద్దుకి టాలీవుడ్ లో ఇప్పుడు మంచి డిమాండే ఉంది. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో జాక్, నీరజ కోన దర్శకురాలిగా తెరకెక్కుతున్న తెలుసు కదా సినిమాలతో బిజీగా ఉన్న సిద్దు రీసెంట్ గా వాలెంటైన్స్ డే రోజున అతను నటించిన కృష్ణ అండ్ హిజ్ లీల సినిమాను ఇట్స్ కాంప్లికేటెడ్ అని పేరు మార్చి రీరిలీజ్ చేసి మంచి సక్సెస్ అందుకున్నాడు. ఇదిలా ఉంటే గతంలో నిర్మాత నాగ వంశీ తాను సిద్దుతో ఓ సినిమాను అనుకుంటున్నానని, మేం అనుకున్న కథను అలానే స్క్రీన్ పై చూపిస్తే అదొక సందీప్ రెడ్డి వంగా సినిమాలా అనిపిస్తుందని, సినిమా హిట్ అయితే సందీప్ రెడ్డి వంగా లాగా తీశారంటారని, అదే ఫ్లాప్ అయితే





సందీప్ రెడ్డి స్టైల్ లో సినిమా చేయాలని ట్రై చేసి ఫెయిలయ్యారంటారని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. తాజా సమాచారం ప్రకారం సిద్దుకి ఆల్రెడీ ఓ స్టోరీ ఓకే అయినట్టు తెలుస్తోంది. ఇట్స్ కాంప్లికేటెడ్ మూవీ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో సిద్దు ఓ సినిమా చేయనున్నాడని, అప్పట్లో నాగ వంశీ చెప్పిన కథ ఇదేనని చాలా మంది అంటున్నారు. నాగ వంశీ చెప్పినట్టు సిద్దుతో సినిమా వర్కవుట్ అయితే మాత్రం డైరెక్టర్‌గా రవికాంత్ నెక్ట్స్ లెవెల్‌కు వెళ్లడం ఖాయం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వస్తుందని సన్నిహిత వర్గాలంటున్నాయి. టిల్లు-2 తర్వాత సిద్ధూ సినిమా లేదు. ఆయన అభిమానులు కొత్త సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రవికాంత్ పేరేపు దర్శకత్వంలో వచ్చే సినిమా అప్డేట్స్ కోసం అభిమానులు అతృతగా చూస్తున్నారు.

## తెలుగు సినీ సెట్స్‌లో శ్వేతా బసుకు అవమానం



కొత్త బంగారు లోకం మూవీతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్వేతాబసు ప్రసాద్ మొదటి సినిమాతోనే యూత్‌కు బాగా దగ్గరైంది. ఫస్ట్ మూవీతోనే మంచి ఫేమ్ వచ్చినప్పటికీ ఆ తర్వాత అమ్మడికి పెద్దగా ఛాన్సులు రాలేదు. వచ్చిన కొన్ని అవకాశాలను కూడా తప్పటడుగులేసి ఫ్లాపులను కొని తెచ్చుకుంది. కొన్నేళ్ల నుంచి తెలుగు చిత్ర పరిశ్రమకు దూరమైన శ్వేత బసు ప్రసాద్ ప్రస్తుతం హిందీ టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తుంది. తాను నటించిన ఊప్స్ అబ్ క్యా అనే వెబ్ సిరీస్ ఫిబ్రవరి 20న రిలీజ్ కానుంది. ఆ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా శ్వేత టాలీవుడ్‌లో పడిన ఇబ్బందుల గురించి వెల్లడించింది. శ్వేతా బసు ప్రసాద్ ఒక తెలుగు సినిమా సెట్‌లో వేధింపులకు గురైనట్టు ఆమె గుర్తు చేసుకుంది. కొన్నేళ్లుగా సినిమాలు చేస్తూ వస్తున్న శ్వేతా బసు ప్రసాద్ ఓ తెలుగు సినిమా సెట్స్‌లో చాలా ఇబ్బందులకు గురైనట్టు తెలిపింది. తన హైట్ 5.2 అడుగులని, ఆ హీరో ఆరు అడుగులుంటాడని దీంతో హీరోతో పోలుస్తూ తనని ఎత్తు తక్కువగా ఉన్నందుకు సెట్‌లో ప్రతి ఒక్కరూ ఎగతాళి చేసేవారని, ఆయన అంత ఎత్తు ఉంటే ఈవిడ మాత్రం 5 అడుగులే ఉందని కామెంట్స్ చేసేవారని వెల్లడించింది. తన హైట్ మీద ఆ హీరో కూడా కామెంట్ చేసేవాడని, ప్రతి రోజూ తన ఎత్తును గుర్తు చేస్తూ కామెంట్ చేసేవాడని, షూటింగ్ టైమ్ లో కూడా తాను చేసిన ప్రతీ సీన్‌ను మారుస్తూ ఉండేవాడని, కావాలని రీటేక్స్ చేయించేవాడని, తెలుగు వాడే అయినప్పటికీ ఆయనకు తెలుగు సరిగా రాదని, సెట్స్‌లో ఎవరికీ ఆయని భాష అర్థం కాదని తెలిపింది.మేకర్స్ హై లెవెల్ కాన్ఫిడెన్స్ తాను తెలుగమ్మాయి కాకపోయినా ఎలాగోలా తెలుగు నేర్చుకుని డైలాగ్స్ చెప్పేదాన్నని, ఆ హీరో తెలుగు వాడే అయినప్పటికీ డైలాగ్స్ సరిగా చెప్పేవాడు కాదని, అయినా అతని గురించి ఎవరూ పట్టించుకునే వారు కాదని, తన విషయంలో మాత్రం కంట్రోల్‌లో లేని హైట్ గురించి కామెంట్ చేసేవాళ్లని, తాను ఇప్పటివరకు ఇబ్బంది పడిన సినిమా ఏదైనా ఉందా అంటే అది ఆ సినిమానేనని శ్వేతా తెలిపింది. అయితే ఇదంతా ఏ సినిమా టైమ్‌లో అనేది మాత్రం శ్వేత చెప్పలేదు. ఇదిలా ఉంటే కొత్త బంగారు లోకం తర్వాత రైడ్, కాస్కో, కలవర్ కింగ్, ప్రియుడు, జీనియస్ సినిమాల్లో శ్వేత నటించింది.

## ధోని నుంచి రోహిత్ ఎరా వరకు.. ఈ స్పెషల్ డాక్యుమెంటరీ చూశారా..



**న్యూఢిల్లీ-నవభూమి:** వన్డేల్లో రెండో అతిపెద్ద టోర్నమెంట్ అయిన చాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. ప్రతిష్టాత్మక టోర్నమెంట్ మొదలవడానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి మెగా టోర్నీ స్టార్ట్ కానుంది. ఇదే ఆఖరి చాంపియన్స్ ట్రోఫీ అనే వ్యాఖ్యలు వినిపిస్తుండటంతో ఈసారి కప్పు ఎగరేసుకుపోవాలని, చరిత్రలో నిలిచిపోవాలని అన్ని జట్లు పట్టుదలతో ఉన్నాయి. అటు అభిమానులు కూడా కొదమసింహాల మధ్య యుద్ధాన్ని చూసేందుకు సై అంటున్నారు. మునివేళ్ల మీద నిల్చోబెట్టే హైటెన్షన్ మ్యాచుల కోసం సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో టీమిండియా ఫ్యాన్స్‌కు ఓ గుడ్ న్యూస్. అదేంటో ఇప్పుడు చూద్దాం..భారత్ కా సఫర్'!చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రయాణాన్ని వివరిస్తూ ఓ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్‌ను తయారు చేశారు. ధోని ఎరా నుంచి ప్రస్తుత రోహిత్ జమానా వరకు ఈ టోర్నమెంట్‌లో టీమిండియా ఆడిన తీరు, ఈ ఎడిషన్ కోసం జట్టు ప్రిపరేషన్, గత జ్ఞాపకాలు.. ఇలా అన్నింటి మిళితంగా దీన్ని రూపొందించారు. 'భారత్ కా సఫర్' (భారత జట్టు ప్రయాణం) అనే పేరుతో దీన్ని అందుబాటులోకి తెస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల్ని టెలికాస్ట్ చేయనున్న జియోహాట్‌స్టార్‌లోనే ఈ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్ కూడా స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన పోస్టర్ తాజాగా బయటకొచ్చింది. ఇందులో చాంపియన్స్ ట్రోఫీ-2013 విన్నింగ్ టీమ్ సభ్యులైన ధోని, కోహ్లీ, రోహిత్, జడేజా, భువనేశ్వర్, రైనా, పాండ్యా, ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్, కేదార్ జాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తదితరుల్ని చూడొచ్చు. ఈ సిరీస్‌ను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

## టార్గెట్ రోహిత్-కోహ్లీ.. కావాలనే ఇరికిస్తున్నారా..



**న్యూఢిల్లీ-నవభూమి:** అజింక్యా రహానె.. ఒకప్పుడు భారత జట్టులో స్టార్‌గా చలామణి అయిన ప్లేయర్. ముఖ్యంగా టెస్టుల్లో ఏళ్ల పాటు బ్యాటింగ్‌కు పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చాడు. ఛతేశ్వర్ పుజారాతో కలసి ఎన్నో క్లిష్టమైన మ్యాచుల్లో టీమిండియాను ఒడ్డున పడేశాడు. అయితే గత రెండేళ్లుగా అతడు జట్టుకు దూరమయ్యాడు. యువ రక్తం రాక కోసం పాతవారిని సాగనంపింది బోర్డు. దీంతో దేశవాళీల్లో, ఐపీఎల్‌లో ఆడుతూ మళ్లీ సెలెక్టర్ల నుంచి పిలుపు కోసం ఎదురు చూస్తున్నాడు రహానె. అలాంటోడు రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇంతకీ రహానె ఏం అన్నాడంటే..వార్తల్లో నిలవాలని తనను కొందరు సూచించారని.. కానీ తాను అది పట్టించుకోలేదన్నాడు రహానె. తనకు పీఆర్ టీమ్ లేదన్నాడు. ఇన్నాళ్లు క్రికెట్ మాత్రమే తన పీఆర్ అన్నాడు. కానీ ఇప్పుడు తన ఆలోచనా దృక్పథం మారుతోందని.. న్యూస్‌లో తరచూ కనిపించడం చాలా ముఖ్యమని గ్రహించానన్నాడు. ఒకవేళ మన ఫేస్ కనిపించకపోతే పనైపోయిందని భావించే ప్రమాదం ఉందన్నాడు రహానె. డబ్ల్యూటీసీ ఫైనల్-2023 తర్వాత తనను టీమ్‌లో నుంచి తీసేసిన విధానం మీదా అతడు సీరియస్ అయ్యాడు. కనీసం ఒక్క మాట కూడా చెప్పకుండా అలా చేయడం తట్టుకోలేకపోయానని తెలిపాడు. పరుగులు చేసినా డ్రాప్ చేయడం బాధేసిందన్నాడు.

## 22 గజాల పిచ్‌పై రోహిత్ చదరంగం.. ఎత్తులు పారితే కప్పు ఖాయం



**న్యూఢిల్లీ-నవభూమి:** 13 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ప్రపంచ కప్‌ను గతేడాది భారత్‌కు అందించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. పొట్టి వరల్డ్ కప్-2024లో టీమిండియాను విజేతగా నిలిపి అందర్నీ గర్వించేలా చేశాడు. ఇప్పుడు అదే హిట్‌మ్యాన్ ముందు మరో బిగ్ చాలెంజ్ ఉంది. 12 ఏళ్లుగా ఊరిస్తున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టడం. ఫిబ్రవరి 19 నుంచి మొదలయ్యే టోర్నీలో టీమిండియాను గెలిపించే బాధ్యత రోహిత్ మీద ఉంది. టీ20ల్లో అనుకున్నది సాధించాడు కాబట్టి ఇక వన్డేల్లో తన డ్రీమ్‌ను నెరవేర్చుకోవాల్సిన టైమ్ ఇది. వన్డే ప్రపంచ కప్-2023 ట్రోఫీ తృటిలో చేజారినందున చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవడం రోహిత్‌కు ఆవశ్యకంగా మారింది. అందుకే అతడు పాత ఆయుధాన్ని బయటకు తీస్తున్నాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**